నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం | జనవరి 25, 2024 | www.navatelangana.com

కాల్వలను శుభ్రం చేయాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రోడ్డుకు ఇరు వైపుల ఉన్న కంపచెట్లను తొలగించి మురికి కాల్వలను శుభ్రం చేయాలని పట్టణంలోని చింతపల్లి ఇందిరమ్మ కాలనీ ప్రజలు బుధవారం మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్ భార్గవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు వెంకటేశ్వర్లు, సైదులు, నాగు నాయక్, లక్ష్మారెడ్డి, నాగార్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోసాలకు పాల్పడితే చర్యలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడినా, ముద్ర వేయని తూకాలను ఉపయోగించినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లో తూకపు యంత్రాలలో జరిగే మోసాలపై వినియోగదారులకు అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైసెన్స్ హోల్డర్లు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్త టెన్షన్..!

- గెలుపు బాధ్యత భుజాన వేసుకున్న మంత్రులు
- పార్లమెంటు స్థానాలను తిరిగి కైవసం చేసుకునేలా కాంగ్రెస్ కసరత్తు

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

అసెంబ్లీ ఎన్నికల్లో విజయఢంకా మోగించిన కాంగ్రెస్.. ఇపుడు పార్లమెంటు సీట్లపై దృష్టి పెట్టింది. కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలను తిరిగి కైవసం చేసుకునేలా అధికార కసరత్తు మొదలు పెట్టింది.. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలకు ఈ ఎంపీ ఎన్నికలు సవాల్ గా మారానున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకు 11 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రులుగా జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డిలు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. దీంతో రెండు ఎంపీ స్థానాలను తిరిగి కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ వ్యూహ రచన చేస్తోంది. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో పరిస్థితిని సమీక్షించారు.

పార్లమెంటు ఎన్నికల యాక్షన్ ప్లాన్, కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న రెండు ఎంపీలను భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని ఉమ్మడి జిల్లా నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు స్థానంలో పార్టీకి 2.87 లక్షల ఓట్లు, భువనగిరి పరిధిలో 2.57 లక్షల ఓట్ల మెజార్టీ వచ్చింది. రానున్న ఎన్నికల్లోనూ ఇంతకంటే ఎక్కువ మెజార్టీలను పునరావృతం చేసేలా క్షేత్రస్థాయిలో కార్యాచరణ ఉండాలని సీఎం రేవంత్ ప్రజాప్రతినిధులకు సూచించారు.ఈ లోక్ సభ ఎన్నికలు ఇద్దరూ మంత్రులకు ప్రతిష్టత్మకంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడు చోట్లనే గెలుపొందింది. అదే 2019 ఎంపీ ఎన్నికలకు వచ్చేసరికి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డిలు ఎంపీలుగా విజయం సాధించారు. రెండు స్థానాల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. అయితే ఈ రెండు సీట్లకు డిమాండ్ పెరుగుతోంది. ప్రస్తుతం రాజకీయ ఉద్దండుడు జానారెడ్డి.. పెద్ద కొడుకు కుందూరు రఘువీర్‌రెడ్డి ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ ఆశించి భంగ పడిన పటేల్ రమేష్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తామని అప్పట్లో పార్టీ హామీ ఇచ్చింది. పటేల్ రమేష్ రెడ్డి కూడా ఎంపీ టికెట్ రేసులో ఉన్నారు. జానారెడ్డి తనయుడుగా రఘువీర్ రెడ్డి వైపు అధిష్టానం మొగ్గు చూపుతోందట. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ చార్జిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పార్టీ నియమించింది.ఇక భువనగిరి పార్లమెంటు టికెట్ కోసం కూడా చాల మంది ఆశావాహులు పోటీ పడుతున్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. ఇక్కడి అసెంబ్లీ నియోజక వర్గాల్లో జనగామ మినహా, మునుగోడు, నకిరేకల్, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, ఇబ్రహీం పట్నంలో కాంగ్రెస్ గెలుపొందింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడి నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ విజయం సాధించాయి. 2019 ఎంపీ ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీగా గెలిచారు. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ఎంపీగా గెలుపొందారు. భువనగిరి పార్లమెంటు నియోజక వర్గం ఇన్‌చార్జిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పార్టీ నియమించింది.

భువనగిరి టికెట్ కోసం యువనేతలు పోటీ పడుతున్నారు. భువనగిరి ఎంపీ టికెట్ రేసులో సీఎం రేవంత్‌రెడ్డి అనుచరుడు, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్నీ తానై తుంగతుర్తిలో మందుల సామేల్ గెలుపు కోసం పనిచేశారు. తాను ఎంపీగా పోటీ చేస్తానన్న విషయాన్ని కూడా మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఈ టికెట్ కోసం కోమటిరెడ్డి కుటుంబం నుంచి కూడా ఒకరు ఆశిస్తున్నారట. ఈ దఫా బీసీ కోటాలో సూర్యాపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఎంపీ రేసులో ఉన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోద ర్ రెడ్డి ప్రధాన అనుచరుడైన వెంకన్నది తుంగతుర్తి నియోజకవర్గం. దీంతో ఆయన పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు తెలిసింది.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికలో ఇద్దరు మంత్రులు కీలకంగా వ్యవహరించనున్నారు.

భవిష్యత్తుకు బాటలు వేసేది చదువుతోనే

- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బాలికలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, చదువు ద్వారానే తమ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో ఆడపిల్లను రక్షిద్దాం-ఆడపిల్లను చదివిద్దాం అనే నినాదంతో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనచేసి ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు అందరూ చదువు కోవడం తో పాటు, కుటుంబం, పొరుగు వారికి అందరూ చదువుకునేలా అవగాహన కలిగించాలన్నారు. ఎవరు కూడా మధ్యలో చదువు నిలిపివేయ రాదన్నారు. సమాజంలో బాలికల పట్ల వివక్ష ఉండ రాదని, మహిళలు కుటుంబంతో పాటు అన్ని రంగాలలో గొప్పగా రాణిస్తున్నారని దీని అంతటికీ చదువే ముఖ్య కారణం అన్నారు. ప్రభుత్వం విద్య ద్వారా సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్నవయసులో పెళ్లిళ్ల చేసుకుని కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. బాగా చదివి జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం గురించి ఆలోచించాలన్నారు. భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, ఇంజనీర్, ప్రభుత్వ ఉద్యోగము, మొదలగు రంగాలలో రాణించడానికి కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాక్షించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి మాట్లాడుతూ సమాజంలో బాలికల రక్షణ, సంరక్షణ, హక్కులు, వైద్యం, విద్య, పోషకాహారం, నివాసం, సామాజిక, న్యాయ అంశాలపై అవగాహన కలిపించారు. చివరిలో బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రం, మెమోంటోలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కృష్ణ వేణి, డిఎంహెచ్ఓ కొండల్ రావు, ఎస్పై అంజలి, మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు

నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కేంద్రంలో ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని మున్సిపల్ కమిషనర్ వెంకట మణి కరణ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక మున్సిపల్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. రోడ్డు వెడల్పులో భాగంగా కుల్చివేసిన మున్సిపల్ మూడు షాపులను తిరిగి వారికి కేటాయించడం తీర్మానం చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్స్ కోడి వెంకన్న, మంచుకొండ కీర్తిసంజయ్, అన్నెపర్తి శేఖర్, అనంత మంగమ్మ గిరిధర్, కొన్రెడ్డి యాదయ్య, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, కో-ఆప్షన్ సభ్యులు సంకోజు దుర్గమ్మ, రావిరాల నగేష్ , మహ్మద్ ముజీహిద్ , అరుణకుమారి, జూనియర్ అసిస్టెంట్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్స్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పట్టణంలోని 7వ వార్డు ఇందిరానగర్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి తండ్రి కూరెళ్ల గోపాల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పాటి మాధవరెడ్డి, కోనేటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 కబడ్డీ జట్టుకు ఎంపిక

నవతెలంగాణ-హాలియా

తెలంగాణ రాష్ట్ర అండర్-19 కబడ్డీ జట్టుకు పెద్దవూర మండలం కేకే తండాకు చెందిన ఆర్ సంపత్ ఎన్నికయ్యారు. ఈ నెల 24నుండి 28 వరకు కర్ణాటక రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. సంపత్ ఎస్ఆర్ జూనియర్ కళాశాల నల్గొండ నందు ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు.సంపత్ ఎంపిక కావటంతో కోచ్ ఆవుల చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మార్వో ఆఫీసుల్లో పనిచేయని ప్రింటింగ్ మిషన్లు

నవతెలంగాణ-డిండి

దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మార్వో ఆఫీసులలో ప్రింటింగ్ మిషన్లు పని చేయటం లేదని అఖిల భారత సమాఖ్య నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి యనమల నవీన్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. దేవరకొండ నియోజకవర్గంలో 7 మండలాలు ఉన్నప్పటికీ 6 ఎమ్మార్వో ఆఫీసుల్లో ప్రింటింగ్ మిషన్లు పనిచేయడం లేదని, రైతులు పొలాలు పట్టా చేయించుకొని పాస్‌బుక్ పైన ప్రింటింగ్ కోసం ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామన్నారు. ప్రింటింగ్ మిషన్లు రిపేర్ అయి నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తంచేశారు. పై అధికారులు వెంటనే స్పందించి వాటిని బాగుచేయించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-దేవరకొండ



చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. బుధవారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని మాట్లాడారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు అవసరమన్నారు. రాష్ట్ర , జాతీయస్థయిలో విద్యార్థులు క్రీడల్లో ముందుండాలన్నారు. అనంతరం ఆర్డీఓను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటీ, పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది అయూబ్, ముబ్బీన్, సైదులు, కవిత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామానికి చెందిన ఆలకుంట్ల సాయన్న, గడగూజు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప మృత దేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

చెత్త కుప్పలో పసికందు



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

అప్పుడే పుట్టిన మగ బిడ్డను చెత్త కుప్పలో వదిలేసి వెళ్లిన సంఘటన బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. పట్టణంలోని తొమ్మిదవ వార్డు వాసవి బజార్లో పడావుబడి ఉన్న ఇంటి పక్క చెత్తకుప్పలో రాత్రి సమయంలో గుర్తుతెలియని మహిళ మగ బిడ్డను ప్రసవించి అక్కడే వదిలేసి పోయింది. ఇంటిపక్కల పసికందు ఏడుపులు వస్తుండడంతో గమనించిన స్థానికులు వెళ్లి చూడగా చెత్త కుప్పలో పసికందు ఉండడంతో వెంటనే అంగన్‌వాడీ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. తొమ్మిదవ వార్డ్ మెంబర్ బుడుగ లక్ష్మి శంకర్ గౌడ్, అధికారులు వచ్చి పసికందును అంగన్‌వాడీ సిబ్బందితో ప్రైవేట్ అంబులెన్స్ లో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. శిశువుకు గ్రహణ మొర్రి ఉండి ఆక్సిజన్ లెవెల్ తక్కువ ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఐసిడిఎస్ అధికారులతో హైదరాబాదులోని నిలోఫర్ హాస్పిటల్ కి తరలించారు. శిశువుకు గ్రహణ మొర్రి ఉండడంతోనే ప్రసవించిన తర్వాత వదిలేసి వెళ్లి ఉంటారని అధికారులు, స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై ఐసిడిఎస్ అధికారులు, పోలీసులు కొండమల్లేపల్లి మండలంలోని , చుట్టుపక్కల మండలంలోని గ్రామాలలో ఉన్నటువంటి గర్భిణీల డేటాను సేకరించి దర్యాప్తు చేసి ఈ సంఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. శిశువును ఆసుపత్రికి తరలించిన వారిలో ఎస్సై వీరబాబు, అంగన్వాడి సూపర్వైజర్ రజిత, టీచర్లు మాణిక్యమ్మ, శోభ, జ్యోతి, వెంకటమ్మ, ఆయా నారమ్మలు ఉన్నారు.

200 ఉన్న విద్యార్థుల సంఖ్యను 400కు పెంచాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ -మునుగోడు



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించి పాఠశాలలో ఉన్న 200 మంది విద్యార్థుల సంఖ్యను 400 కు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు . బుధవారం మండలంలోని కొంపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో నూతనంగా నిర్మించిన మూడు అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు . అనంతరం మండలంలోని ఊకొండి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు , 16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఈ పాఠశాలకు వచ్చి చూస్తే తరగతి గదులు కూలే స్థితిలో ఉన్న ఈ పాఠశాలను రెండు కోట్ల రూపాయల వ్యయంతో అన్ని వసతులతో కూడిన పాఠశాలను నిర్మించాలనే ఆలోచన వచ్చింది కానీ ప్రభుత్వ అనుమతులు రావని స్థానికులు చెప్పడంతో 30 లక్షలను తమ తల్లి ఫౌండేషన్ ద్వారా అందించామని తెలిపారు . పెండింగ్ సమస్యలన్నీ విడుదలవారీగా పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా ఏ పార్టీ వాళ్ళైనా సరే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని పీహెచ్‌సీ సెంటర్ ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం హాస్పిటల్ లోని పరిసరాలను కలియతిరిగి సిబ్బంది పనితీరు, ఆసుపత్రి లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ , మునుగోడు పీఏసీఎస్ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, సర్పంచులు జాల వెంకటేశ్వర్లు, తాటికొండ సంతోష సైదులు , నడింపల్లి యాదగిరి , జక్కుల శ్రీను యాదవ్ , పగిళ్ల బిక్షమయ్య , కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేదిరే మెగా రెడ్డి , విజయేందర్ రెడ్డి , బొజ్జ శ్రీను , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి , మాజీ సర్పంచులు , మాజీ ఎంపిటిసిలు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిన్న చంద్రారెడ్డి మృతి



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని ఎల్గాలగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మేకల చిన్న చంద్రారెడ్డి (90) బుధవారం అనారోగ్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతూ మృతి చెందారు . స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి పగడా సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలంలో చంద్రారెడ్డి సీపీఐ(ఎం), రైతు సంఘ బలోపేతం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు . నివాళులర్పించిన వారిలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , సలీం , కుంభం కృష్ణారెడ్డి , సిహెచ్ విష్ణుమూర్తి , బి నర్సిరెడ్డి , కే లక్ష్మమ్మ , ప్రదీప్ రెడ్డి , కె రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ



శాలిగౌరారం మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 28న జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయ ఆవరణ లో జెడ్ పి హెచ్ ఎస్ మర్రిగూడ ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య,ప్రత్యేక అధికారి జ్యోతి చేతులు మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పి.పరమేశ్వరి,ప్రధాన కార్యదర్శి ఎమ్ వెంకటేశ్వర్లు, కె.ఉపేందర్,ఎస్.ఆంజనేయులు,కే.శ్రీను, కే. వెంకటేశ్వర్లు,ఎం. విజయలక్ష్మి , ప్రియదర్శిని, కెజిబివి ఉపాధ్యాయినిలు సి.హెచ్. విజయలక్ష్మి, సునీత, నాగమణి కవిత,గంగా భవాని,హారిక,నిఖిత, స్వాతి, శారద, తదితరులు, పాల్గొన్నారు

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రానున్న ఎండాకాలంలో నియోజకవర్గంగా తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. బుధవారం మండలంలోని అవంతిపురం గ్రామంలో మిషన్ భగీరథ ప్లాంటున వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మిషన్ భగీరథ నీళ్ల సరిగా సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామానికి చివరి వీధులకు మంచినీరందేలా చూడాలని కోరారు. మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా మంచినీరు కలిసిన కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన మంచినీరు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.ఎస్ ఈ వెంకటేశ్వర్లు,ఈ ఈ వంశి క్రిష్ణ, పాపారావు, డి ఈ సంపత్ కుమార్, అన్వర్,, కమిషనర్, పూర్ణచందర్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న ఆశయ సాధనకు కృషి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన దేవరకొండ మాజీ సర్పంచ్ హన్మంత్ చంద్రన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో చంద్రన్న 19వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నేత చంద్రన్న అని కొనియాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాడిత్య రమేష్,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, ముత్యాల సర్వయ్య స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి, శ్రీనివాస్ గౌడ్,హన్మంత్ సాయి,ముడవత్ జయప్రకాష్ నారాయణ, రాఘవ చారి, బోయపల్లి రాములు గౌడ్, బాబా, బురన్, సంజీవ, హరికృష్ణ, బుచ్చయ్య,హరిదాస్,కాంగ్రెస్ నాయకులు వున్న వెంకటేశ్వర్లు, పొన్నబోయిన సైదులు,శ్రీశేలం యాదవ్,చిత్రం ప్రదీప్,గెలవయ్య,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజలపక్షం

నవతెలంగాణ-చింతపల్లి



ప్రతి అక్షరం ప్రజల పక్షమని, ఏ రాజకీయ పార్టీకి కొమ్ము కాయకుండా ప్రజల పక్షాన నిలిచే ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని వికలాంగుల రాష్ట్ర అధికార ప్రతినిధి గుద్దేటి సైదులు అన్నారు. బుధవారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలో, వికలాంగుల కార్యాలయం ముందు నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజల సమస్యపై ప్రతినిత్యం, దిశా దశ నలదిక్కుల నిజా నిజాలు వెలికి తీసి సమస్యల పరిష్కారం దిశగా ఉంటుందన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నిలబడే ఏకైక దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని అన్నారు ఈ కార్యక్రమంలో వికలాంగుల రాష్ట్ర నాయకులు జెల్లా నరసింహ గౌడ్, శ్రీరామదాసు వెంకటాచారి, నేతల అంజయ్య, సభావట్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పోకడలతో పోటీపడాలి

- వైస్ ఛాన్సలర్ సిహెచ్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అధునాతన పోకడలతో పోటీపడుతున్న ఈ ప్రపంచంలో వచ్చే సవాళ్లను చేదించే స్థితికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ భాగస్వామి కావాలని వైస్ ఛాన్సలర్ సిహెచ్.గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమావేశం జరిగినది . ఈ సమావేశాన్ని వైస్ ఛాన్సలర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా యూనివర్సిటీలతో పోటీపడుతూ అద్భుతంగా 163 యూనిట్లతో సమన్వయకర్త కో ఆర్డినేటర్ పి మద్దిలేటి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ ను విజయవంతంగా కొనసాగిస్తున్నారన్నారు. అనంతరం నాసిక్ మహారాష్ట్రలో జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్ లో యూనివర్సిటీ తరపున ప్రదర్శనలు ఇచ్చిన వివిధ కళాశాలకు సంబంధించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ సమావేశం రెండో భాగం లో భాగంగా ప్రోగ్రాం ఆఫీసర్లకు రిసోర్స్ పర్సన్ మౌనిక ప్రోగ్రాం ఆఫీసర్లకు పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ రిజిస్టర్ అల్వాల రవి ,రూసా రిసోర్స్ పర్సన్ మౌనిక ,పాలకమండలి సభ్యులు బి. కృష్ణారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఉన్న వివిధ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

బకల్వాడీలో జాతీయ బాలిక దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బకల్వాడీ హైస్కూల్లో జాతీయ బాలిక దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చదువులో వెనుకబడుతున్న బాలికలు, ఆడపిల్లల పట్ల కుటుంబంలో సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా ఆడబిడ్డలను చదవనిద్దాం ఎదగనిద్దాం అనే సంకల్పంతో ప్రతి ఏడాది జనవరి24న జరిగే జాతీయ బాలిక దినోత్సవంలకు జరుపబడినదని తెలిపారు. విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థానంలోకి ఎదగాలంటే ఉన్నతంగా చదవాలని కోరారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతికి చెందినటువంటి విద్యార్థిని సుష్మ, ఎనిమిదో తరగతి చెందినటువంటి సీమ ఆడపిల్లల మీద జరుగుతున్న వివక్షతను ఉపన్యాస రూపంలో వివరించారు. ఈ సమావేశంలో పాఠశాల సహోపాధ్యాయురాలు పుష్పలత, పద్మ, పద్మావతి, ఝాన్సీ, సరోజ, అనిత, సైదమ్మ, అపమాంబ, రమణమ్మ, పుష్పలత, శశికళ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండామల్లేపల్లి

నేడు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ విస్తృత సమావేశానికి పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలనిఆ పార్టీ మండల అధ్యక్షులు వి. వేమన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్నటువంటి ఎంపీపీలు, పిఏసిఎస్ చైర్మన్లు , సర్పంచులు, ఎంపీటీసీలు ,బూతు లెవల్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, డైరెక్టర్లు, మాజీ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
గురువారం | జనవరి 25. 2023 | www.navatelangana.com

ప్రజల సమస్యలు వెలికితీయడంలో నవతెలంగాణ పత్రిక ప్రత్యేకం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజల సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ పత్రిక ప్రత్యేకమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. బుధవారం పట్టణంలోని కోర్ట్ లో నవతెలంగాణ కోర్టు క్యాలెండర్‌ను వారు ఆవిష్క రించి మాట్లాడారు. నవ తెలంగాణ సిబ్బంది జడ్జిలకు నవతెలంగాణ డైరీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో లాయర్లు వెజుల్ల రంగారావు, ఉయ్యాల నరసయ్య, ఎస్‌కె. జానిపాషా, నవ తెలంగాణ సిబ్బంది పురుషోత్తం, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



జాన్‌పహాడ్ ఉర్సుకు హాజరుకానున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-పాలకవీడు

నేటి నుండి మూడు రోజులపాటు పవిత్ర జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు జరుగుతున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుధవారం సుబ్బారావు తెలిపారు. 26 వ తేదీ శుక్రవారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరవుతారని, పార్టీ మండల నాయకత్వం, కార్యకర్తలు, ప్రజల తరపున మంత్రికి ఘనస్వాగతం పలుకుతామని తెలిపారు. ఆరోజు ఉదయం 9గంలకు గంధం ఊరేగింపును ప్రారంభిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ మాలోత్ బుజ్జీ మోతిలాల్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



నేటి నుంచి జాన్‌పహాడ్ సైదన్న దర్గా ఉర్సు

- లక్షలాదిగా తరలి రానున్న భక్తులు
- సర్వం సిద్ధం

నవతెలంగాణ-పాలకవీడు

హిందూ ముస్లిం మత సామరస్యానికి ప్రతీక అయిన మండలంలోని జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈరోజు నుండి మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందు కోసం దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరిచారు. ఉర్సుకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ఉర్సులో భాగంగా రసూల్ షరీఫ్, నిర్వహిస్తారు, దర్గాలోని సైదులు బాబా, సమాధులను గంధంతో నూతన వస్త్రాలతో (దట్టిలు) పూలదండలతో అలంకరిస్తారు. దర్గాలోని కొవ్వొత్తులతో దీపాలు వెలిగించి బాబాకు నైవేద్యం సమర్పిస్తారు. 24 తేదీన హైదరాబాద్‌లోని వక్ఫ్ బోర్డు కార్యాలయం నుంచి పవిత్రమైన గంధాన్ని జాన్‌పహాడ్‌కు సందలఖాన్ తీసుకువచ్చి పూజలు నిర్వహిస్తారు. పవిత్రగ్రంధాన్ని గుర్రంపై ఊరేగించడం ఇక్కడ ఆనవాయితీ. ఉదయం 9.30 గంటలకు సందల్‌ఖాన్ నుండి గుర్రంపై జాన్‌పహాడ్ పురవీధులలో ఊరేగి, నమాజ్ చేసే సమయానికి దర్గాకు తీసుకువస్తారు. నమాజ్ పూర్తయిన అనంతరం గంధాన్ని బాబా సమాధుల పైకి ఎక్కిస్తారు. అనంతరం దర్గాకు వచ్చిన భక్తులకు గంధాన్ని పంచుతారు. ఈ పవిత్ర గ్రంధాన్ని తాకడం వలన మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. చివరిరోజున బాబా సమాధుల వద్ద దీపాలు వెలిగించి చివరగా నైవేద్యం(పాతేహ)సమర్పిస్తారు. దీంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి.

జాన్‌పహాడ్ దర్గా చరిత్ర



సుమారు 400 ఎండ్ల కింద మద్రాసు రాష్ట్రంలోని నాగుర్ గ్రామంలో వెలసిన నాగూర్ షరీఫ్ ఖాదర్ దర్గా విశిష్టత ఆంధ్రారాష్ట్రంలో కూడా ప్రచారం చేయాలని తలచి జాన్‌పహాడ్ సైబాబాజీ, సైదా మోహినిద్దీన్ అనే భక్తులు బయలుదేరారని కథ ప్రచారంలో ఉంది. ఈ ముగ్గురి భక్తులు ఆంధ్రారాష్ట్రానికి చేరి నాగూర్‌షరీఫ్ గొప్పతనాన్ని చాటుతూ ఊరూరు తిరగసాగారు. అంత ప్రచారంలో తమ వ్యతిరేకులతో పోరాడి అమరుడైన జాన్ పహాడ్ సైదా జ్ఞాపకార్థం వజీరాబాద్, రాజకుమారుడు జాన్‌పహాడ్ సైదులు సమాధులను కట్టించారని స్థానికులు చెబుతారు. జాన్ పహాడ్ సైదా దర్గాను నిర్మించారని ఆ తర్వాత ఈ దర్గాకు జాన్‌పహాడ్ దర్గాగా వాడుకలోకి వచ్చింది. ఈ ప్రాంతంలో నీటివసతి లేదని బెంబేలు పడుతున్న తరుణంలో వేముల శేషరెడ్డి తండ్రి మట్టరెడ్డికి కలలో కనిపించిన గుర్రపుడెక్కలు ఉన్న చోట బావిని తవ్వమని చెప్పాడంట. దర్గా ప్రాంతమంతా అడవి కావడం వల్ల తన దగ్గరకు వచ్చిన భక్తులు భయపడకుండా రక్షణ కోసం ఇక్కొడొక నాగుపామును, పెద్దపులిని ఏర్పాటు చేశాడని పూర్వీకులు చెబుతారు. నాగుపాము పుట్ట ఉన్న చోట నేటికీ భక్తులు పుట్టలో పాలు, గుడ్లు వేసి పూజలు జరుపుతారు. గురువారం నుండి ముడు రోజుల పాటు జరగనున్న జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు వక్ఫ్‌బోర్డు అధికారులు సర్వంసిద్ధం చేస్తున్నారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ట్యాంకర్లతో తాగు నీటి సిద్ధం చేస్తున్నారు. వివిధ శాఖల అధ్వర్యంలో దర్గా సమీపంలో భక్తులకు సేవలందించడానికి స్టాల్ ఏర్పాటు చేశారు. ఉర్సుకు వచ్చే వాహనాలు ట్రాఫిక్ సమస్య లేకుండా కోదాడ డీఎస్పీ, హుజూర్‌నగర్, స్థానిక ఎస్ఐ అధ్వర్యంలో సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఉర్సుకు వచ్చే వాహనాలు పార్కింగ్ దామరచర్ల రోడ్డులో, నేరేడుచర్ల రోడ్డు నుంచి వచ్చే వాహనాలు పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించారు. మిర్యాలగూడ డిపో నుండి దారమచర్ల మీదుగా ఆర్టీసీ బస్సులను, కోదాడ డిపో నుంచి నేరేడుచర్ల మీదుగా జాన్‌పహాడ్ బస్‌లను నడుపుతున్నామని తెలిపారు.



26న ట్రాక్టర్స్‌ర్యాలీకి సీపీఐ(ఎం) మద్దతు

- రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న మోడీ
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటమి లక్ష్యంగా పనిచేస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న దేశవ్యాప్తంగా జరిగే టాక్టర్స్ ర్యాలీకి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల బీజేపీ పాలనలో కార్మిక, కర్షక, వ్యవసాయ వ్యతిరేక విధానాలను దేశంలో అమలు చేశారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి ఉండే అర్హత బీజేపీకి లేదన్నారు. దేశంలో మోడీ ప్రధానమంత్రి అయ్యాక ఎన్నికలు వచ్చే ముందు ఏదో ఒక విధంగా మతం పేరుతో, దేశభక్తి పేరుతోటి ప్రజల్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటూ ప్రభుత్వ ఏర్పాటుకు శతవిధాల ప్రయత్నాలు చేశాడన్నారు. ఒకసారి చైనా పేరుతోటి మరొకసారి పాకిస్తాన్, కలికిస్తాను పేరుతో వివిధ రూపాల్లో, వివిధ పేర్లతోటి ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన దేశభక్తి పేరుతోటి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి, ప్రజల్ని అభద్రత వైపు నెట్టివేస్తూ దేశంలో మతోన్మాద రాజకీయాల్ని, ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ నిజానిజాలను దాసి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు. అదేవిధంగా ఇప్పుడు ఎలక్షనలు వస్తున్న సందర్భంగా పూర్తికాని రాముడు గుడిలో రాముని విగ్రహాన్ని స్థాపించడం వచ్చేసారి ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని రాముడు పేరు తోటి నేడు దేశంలో రాజకీయం చేస్తున్నాడన్నారు. ఈ ప్రమాదాన్ని లౌకిక శక్తులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజలు అర్థం చేసుకుని మోడీ మతోన్మాదానికి, పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో జరిగే టాక్టర్స్ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీసభ్యులు ఎల్గూరిగోవింద్, దండ వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, చిన్నపంగి నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ఈనెల 26న జరుగు పారిశ్రామిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సీఐటీయూ, ఏఐటీయూసీ, ఇఫ్టూ, ఐఎన్‌టీయూసీ, రైతు వ్యవసాయ సంఘాల జాయింట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్. మతన్మోధ, నయా ఉదారవాద, విచ్ఛిన్నకర విధానాలను వెనుకకు కొట్టేందుకు కార్మిక వర్గం, రైతులు వ్యవసాయకార్మకులు, పెద్ద ఎత్తున పారిశ్రామిక గ్రామీణ బంద్ ను జయప్రదం చేయడానికి ఏప్రిల్ 16వరకు జిల్లా, మండల, గ్రామ పంచాయతీ స్థాయిలో వివిధ రూపాల్లో ఐక్య కార్యాచరణ వేదికగా పోరాటాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ, ఎం. శేఖర్, పందిరి సత్యనారాయణరెడ్డి, ఆటో యూనియన్ల నాయకుడు మురళి, హమాలీ సంఘం అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, భవననిర్మాణ రంగం నాయకులు కోడి ఎల్లయ్య, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సింహాద్రి, భారత్, అర్వపల్లి, శంభయ్య, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి పాషా, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈనెల 26న రైతుసంఘాల ట్రాక్టర్స్, బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు మూరగుండ్ల లక్ష్మయ్య కోరారు. మండలకేంద్రంలో నిర్వహించిన వామపక్ష పార్టీల రైతు సంఘాల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు, రైతుకూలీలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా నాయకులు వజ్జశ్రీను, బొడ్డు శంకర్, శిగవెంకన్న, నర్సయ్య, యాదగిరి, విజయ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ26న హుజూర్‌నగర్ మండల కేంద్రంలో జరిగే బైక్‌ర్యాలీలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు. హుజూర్‌నగర్ మండలకేంద్రంలోని అమరవీరులస్మారకభవనంలో వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు, తంగెళ్ల వెంకటచంద్ర, చింతకుంట్ల వెల్లంశెట్టి వీరస్వామి, నెట్టే వెంకటేశ్వర్లు, సిద్ధిల వెంకటయ్య పాల్గొన్నారు.



మున్సిపల్ వైస్‌చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో బుధవారం వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్ ఉండగా అవిశ్వాస తీర్మానానికి 24 మంది హాజరయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన 22 మంది చేతులెత్తిఅవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గి వైస్‌చైర్మెన్ పదవిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తదుపరి తీసుకోవాల్సిన చర్యలు నిమిత్తం కలెక్టర్కుఉ నివేదించనున్నట్టు ఎన్నికల అధికారి ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మెన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విరాళాలను వెనక్కి పంపడం దుర్మార్గం

నవతెలంగాణ-సూర్యాపేట

అయోధ్యలో జరిగిన రాముడు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రాజస్తాన్ రాష్ట్రంలో దళితులు పంపిన విరాళాలను తిరిగి వెనక్కు పంపడం దుర్మార్గమైన చర్య అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. బుధవారం స్థానిక ఎంవీఎన్ భవనంలో జరిగిన ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాముడి పేరుతో రాజకీయాలు చేస్తున్న మనువాదులు అయోధ్య రాముడికి దళితులు పంపిన విరాళాలతో ప్రసాదం తయారు చేస్తే అపవిత్రమవుతుందని వెనక్కు పంపడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి, డి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు రూ.50వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో జర్మనీ వాస్తవ్యులు అనుమాల ఆదిత్య ఉపేందర్ తమ్మన సుజాత నాగేశ్వరరావు సుజాత బుధవారం పట్టణానికి చెందిన విద్యార్తులు కొత్త చైతన్య ధనుష్‌లకు 9వ తరగతి ఫీజు నిమిత్తం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ విద్యార్థుల చదువులు పూర్తయినంతవరకు తామే బాధ్యత వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆదిత్య ఉపేందర్ దంపతులను పలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాల్గో వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బచ్చు రామారావు, కార్యదర్శి ఉప్పలంచు సతీష్, కోశాధికారి స్వామి, గోపి, వనిత క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, సోమిశెట్టి స్రవంతి, వంగవీటి లోకేష్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, సుభాషిని, ఉప్పాల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో స్నేహభావం, మానసికోల్లాసం

నవతెలంగాణ-నాగారం



క్రీడలు స్నేహభావన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లా తేజ అన్నారు. నాగారం మండలపరిధిలోని ఈటూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించి జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. క్రీడల్లో గెలు పోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, పేరాల సోమయ్య, తాడోజు శ్రీకాంత్‌రాజ్, టెక్నో డిడ్ ఐటీ సర్వీస్ చైర్మెన్ వంగూరి దామోదర్, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, తోడుసు లింగయ్య, గంగి భిక్షం, గంగి అవిలయ్య, పేరాల యాదగిరి, సుధాకర్, బొట్టు సురేష్, యల బాబు, సందీప్, గణేష్, ఎల్లయ్య, నాగార్జున, మహేష్, కిరణ్, అనిల్, నరేశ్, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ నెం.55ను వెంటనే రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ
- ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టు

నవతెలంగాణ-సూర్యాపేట

వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీలలో 100 ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 55ను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆందోళనలో భాగంగా నిరసన కార్యక్రమానికి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీలలోని భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం ద్వారా యూనివర్సిటీలో జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ అనేక పక్షి జాతులు, జంతుజాతులు, మొక్కలు ఉన్నాయని, ఆయా జీవాజాలం మనుగడ భవిష్యత్‌లో ప్రశ్నార్థకం కానుందన్నారు. వ్యవసాయ యూనివర్సిటీలో పశుసంవర్థక, ఉద్యాన, వ్యవసాయ, పట్టు పరిశ్రమ రంగాలలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. బయోడైవర్సిటీ ప్లాంట్ కొనసాగుతుందని, అటువంటి భూమిని ఇతర కట్టడాలకు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. వ్యవసాయ కళాశాల భూములను ప్రభుత్వం లాగేసుకుంటే భవిష్యత్‌లో వ్యవ సాయ, హార్టికల్చర్ విద్యార్థులు పరిశోధనలు ఎక్కడ చేయాలని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుపక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్నాయని వాటిని లాక్కొని హైకోర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు. హైకోర్టు నిర్మాణానికి ప్రత్యా మ్నాయంగా ఇతర ప్రభుత్వ భూములు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ వర్మ, బానోత్ వినోద్ కుమార్‌లను జిల్లా కార్యాలయంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్ తరలించారు.



ముస్తాబైన మెహబూబా దర్గా

- నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు
- శుక్రవారం ఫకీర్ల విన్యాసాలు, మేళతాళాలతో గంధం ఊరేగింపు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో 30 ఏండ్ల కింద కొలువైన మెహబూబా సుభాని ఉర్సు ఉత్సవాలు ప్రతియేడులాగానే గురువారం ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా ఉర్సు నిర్వాహకులు గోపగాని సందీప్ మాట్లాడుతూ గురువారం ప్రధాన దర్గా అయినటువంటి జాన్ పహాడ్ నుండి గంధం గ్రామానికి తీసుకొని వస్తారని తెలిపారు. గురువారం తీసుకొచ్చిన గంధాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు భాజాభజంత్రీల, మేళతాళాలు, పకీర్ల విన్యాసాల నడుమ ఊరేగింపుగా ఉర్సు నిర్వాహకులైన తమ కుటుంబీకులు దర్గా వద్దకు తీసుకొని వస్తారని, వివిధ మండలాల, గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు మొక్కులు చెల్లించేందుకు అధిక సంఖ్యలో హాజరవుతారన్నారు. దీంతో పాటుగా దర్గా వద్ద వెలిసిన నాగదేవతకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. గంధం దర్గా వద్దకు చేరుకున్న తర్వాత అగ్నిగుండం నిర్వహించబడుతుందని, శనివారం దీపారాధనతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయని వారన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోపగాని వెంకటేశం, హుస్సేన్, గురవయ్య, సైదులు, మేనేజ్‌మెంట్ గోపగాని సందీప్ భక్తుల సౌకర్యార్థం దర్గా వద్ద మౌలికసదుపాయాలు కల్పిస్తామన్నారు. భక్తులందరూ పాల్గొని మెహబూబా సుబాని దీవెనలు పొందాలని తెలిపారు.

శేఖర్ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఒంగోజు శేఖర్ ఇటీవల విద్యుద్ఘాతమై మృతి చెందగా బీఆర్ఎస్ నుండి వచ్చిన ప్రమాద బీమా 2 లక్ష రూపాయల చెక్కును బుధవారం వారి కుటుంబసభ్యులకు మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్లశ్రీధర్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తూరు సైదులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో మిర్యాలగూడ-కోదాడ ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటుచేసిన స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో రోడ్డు దాటుతున్న సమయంలో దానికి తగిలి మృతి చెందిన శేఖర్‌కు బీఆర్ఎస్ సభ్యత్వం ఉందన్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కును శేఖర్ తల్లి అరుణకు అందజేశామన్నారు. అదేవిధంగా డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి సొంతంగా రూ.2 లక్షల ఆర్థికసాయం అందజేసి అరుణ పేరు మీద పోస్టాఫీసులో డిపాజిట్ చేయించారన్నారు.



కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలకు జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వీలైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పదవ తరగతి విద్యార్థినులు బాగా చదువుకోవాలని, మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థినులకు సంరక్షణగా ఉంటూ ఇబ్బందులు కలగకుండా మంచిగా చదివించాలని ప్రత్యేక అధికారిణి సుస్మితకు తెలిపారు. అనంతరం విద్యార్థినులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దూపటి అంజలి, వైస్‌ఎంపీపీ సుజాత, ఎంఈఓ శాంతయ్య, నాయకులు ఎల్సోజు నరేష్, సుంకరి జనార్ధన్, మూల అశోక్‌రెడ్డి, జిమ్మిలాల్, పేరాల వీరేష్, బత్తుల శ్రీను, పాఠశాల ఎస్ఓ సుస్మిత, ఉపాధ్యాయురాళ్లు కవిత, సునీత, వాణిశ్రీ, కళావతి, యశోద, శిరీష, సంతోష పాల్గొన్నారు.





వరిని నేరుగా విత్తే పద్ధతిపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చివ్వెంల

వరిని నేరుగా విత్తే పద్ధతిపై రైతులకు అవగాహనా సదస్సు బుధవారం ఐటీసీ ఎంఎస్‌కె గ్రీన్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బీమ్లాతండాలో నిర్వహించారు. బీసీఐ మండల కోఆర్డినేటర్ రాంబాబు మాట్లాడుతూ డీఎస్ఆర్ పద్ధతి ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆగ్రో మోడల్‌లో జామాయిల్ సాగు చేసి రైతు అధిక ఆదాయం లభిస్తుందన్నారు. రైతులు వరి పొలాల గట్ల చుట్టు కూడా జామాయిల్ మొక్కలు పెట్టుకొని ఆదాయం పొందాలని సూచించారు. ఈ గ్రీన్ క్రాస్ సంస్థ మండల కోఆర్డినేటర్ భూక్యా వెంకన్న, సర్పంచ్ ధారావత్ హామునాయక్, ఉపసర్పంచ్ బిగోజీ, రైతులు ధరావత్‌సుందర్, టీక్యా, రెడ్డి, బాలాజీ, భాస్కర్, వస్రం, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అక్షరాభ్యాసం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో బుధవారం చిన్నారులకు ఘనంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ తీగల కరుణ శ్రీగిరిధర్ రెడ్డిలు చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నెగ్గిన అవిశ్వాసం

- నూతన అధ్యక్షునిగా కొత్త రఘుపతి

నవతెలంగాణ-కోదాడరూరల్



చిమిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షునిగా కొత్త రఘుపతి ఎన్నికయ్యారు. స్థానిక చిమిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి పాలకవర్గ సభ్యులు అవిశ్వాసం కోరగా బుధవారం నిర్వహించిన ఎన్నిక కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యుడు కొత్త రఘుపతిని నూతన అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా పత్తిపాక రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొత్త రఘుపతి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావుకు మా పాలకవర్గం తరపున, నా తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, పలువురు నాయకులు అధ్యక్ష ఉపాధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఉర్సుకు వేలాయేరా

- నేటి నుండి దంతాలదర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

జాన్‌పహాడ్ దర్గా ఉర్సు తరహాలో సూర్యాపేట మండలంలోని కాసరాబాద గ్రామ శివారులో 50 సంవత్సరాల చరిత్ర గల హజ్రత్ సయ్యద్ జాన్ పాక్ షాయిద్ షా, మోహిన్ షా (దంతాల దర్గా) ఉంది. ఈ ప్రాంతంలో కొన్నేండ్లుగా దర్గా సంతాన దర్గాగా విరాజిల్లుతుంది. దర్గా వద్ద కోరిన కోరికలు తీరుతాయని ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకుంటారు. ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉర్సు నిర్వహించనున్నట్లు దంతాల కుటుంబసభ్యులు తెలిపారు. దంతాల కుటుంబం నుంచి దర్గాకు గంధం రాకతో ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. దర్గా వద్ద ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉర్సు ను మండల ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కాసరాబాద గ్రామ శివారులో ఉన్న దంతాల దర్గ వద్ద ఉర్సు ఉత్సవాలను ఆరేండ్లుగా నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ తర్వాత రెండవ శుక్రవారం రోజు దర్గా వద్ద ఉత్సవాలను నిర్వహిస్తారు. ఉరుసు ఉత్సవాలను దంతాల కుటుంబీకులు కాసరాబాదగ్రామం నుండి గంధాన్ని తీసుకురావడంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. గతంలో ఇదే కుటుంబానికి చెందిన దంతాల తిరుపతమ్మకు దేవుడు వచ్చి ఇక్కడ జాన్‌పహాడ్ దర్గా ఏర్పాటు చేయాలనడంతో అప్పటినుండి ఆ కుటుంబీకులు అక్కడ ఆ దర్గాను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు పరిసర గ్రామ ప్రజలు ప్రతి శుక్రవారం దర్గా వద్దకు చేరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు దంతాల వెంకన్న, రమేష్, దంతాల కుటుంబీకులు తెలిపారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి శివారులో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(35) మృతదేహం లభ్యమైంది. వారం రోజుల క్రితం హత్యకు గురైనట్టుగా అనుమానం వ్యక్తంచేశారు. మృతదేహాన్ని ఆనవాళ్లు దొరకకుండా కాల్చివేసినట్లు గుర్తించారు. 5 ఫీట్ల 4 అంగుళాల ఎత్తు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, మెరూన్ కలర్ టి షర్టు ధరించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారి వెంటనే రూరల్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. కాగా మృతదేహాన్ని భువనగిరి ఏసిపి సాయిరెడ్డి వెంకటరెడ్డి సందర్శించి, ఆనవాళ్లకు సంబంధించి క్లూస్ టీం వివరాలు సేకరించినట్లు, స్పాట్‌లోనే పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిని పరామర్శించిన చెరుపల్లి

నవతెలంగాణ-వలిగొండ



ఇటీవల రోడ్డు ప్రమాదంలో బైక్ మీద నుండి ప్రమాదవశాత్తు జారిపడి కాలుకు గాయమైన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామిని బుధవారం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఉన్నారు.

మాకు రావాల్సిన డబ్బుల సంగతేంటి..!

- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సర్పంచులు
- పదవీకాలం ముగుస్తున్నా పైసలు ఇవ్వని ప్రభుత్వాలు
- ప్రత్యేక అధికారులను నియమించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం తాము అప్పులు తెచ్చి ఖర్చు పెట్టిన పైసల సంగతి ఏంటని పలువురు సర్పంచులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.నూతన ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమకు రావాల్సిన బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. గొప్పలకు పోయి అప్పులు చేసిన సర్పంచులు ఎవరికీ చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఫిబ్రవరి 2వ తేదీతో పదవీకాలం ముగిస్తుండడంతో ఈనెల 31 నుంచే ప్రభుత్వం సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించేందుకు సన్నాహక చర్యలు చేపడుతుంది. గ్రామ పంచాయతీ భవనాలు, స్మశాన వాటికలు, పల్లెప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు, మట్టి కొట్టించిన డబ్బులు, మోటార్ల రిపేరింగ్ ఖర్చులు ఇలా అనేక అభివృద్ధి పనులను గ్రామాల్లో సర్పంచులు చేశారు. ప్రభుత్వం నిధులు ఇస్తుందనే ధీమాతో అప్పులు చేసి మరీ పనులు చేపట్టారు. గ్రామ పంచాయతీలకు రావలసిన ఎస్ఎఫ్‌సీ నిధులు 14 నెలలుగా రావడం లేదు. మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారుగా 7,500 మంది జనాభా కలిగి ఉన్నారు.జనాభా ప్రాతిపదికన చూసినట్లయితే నెలకు 13 లక్షల చొప్పున ఎస్ఎఫ్ సి నిధులు 14 నెలలకు సంబంధించి రూ.1 కోటి 82 లక్షలు రావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తొమ్మిది నెలల నుండి రావడం లేదు. ప్రభుత్వాలు పెంచిన సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ ఈఎంఐ, కరెంటు బిల్లులు, ట్రాక్టర్ డీజిల్ అదనపు బారాలుగా సర్పంచ్‌ల పై స్వారి చేస్తున్నాయి. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలు మంజూరి చేసింది. చిమిర్యాల, కొత్తలాపురం, చిల్లాపురం, కొర్ర తండా గ్రామాల్లో రూ.24 లక్షల చొప్పున నూతన పంచాయతీ భవన పూర్తయినప్పటికీ సర్పంచులకు ఒక్క రూపాయి చెల్లించని దుస్థితి నెలకొంది.మిగతా గ్రామాల్లో రూ.3 నుంచి 5 లక్షల వరకు పంచాయతీ భవన నిర్మాణాలకు సర్పంచులు ఖర్చు చేసి బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులు మాత్రం తీర్మానాలు ఉన్న వాటికే బిల్లులు వస్తాయి తప్ప తీర్మానాలు లేని వాటికి బిల్లులు రావు అని తెగేసి చెబుతున్న పరిస్థితి కనబడుతుంది. రావాల్సిన డబ్బులు ఇచ్చే వరకు పదవీకాలం పెంచాలని కోరుతున్నారు.

స్మశాన వాటికలకు రూ.34 లక్షల మాత్రమే ఇవ్వాలి

మండలంలోని 8 గ్రామపంచాయతీలకు మాత్రమే స్మశానవాటికలకు సంబంధించిన రూ.34 లక్షలు ఇవాల్సి ఉందని అధికారులు అంటున్నారు.అందులో మహ్మదాబాద్ రూ.3 లక్షలు,వెంకం భాయ్ తండా6 లక్షలు, తూంబాయితండా 4, కడీలబాయి తండా4, రాచకొండ 4,పళ్లగట్టు తండా 4, వాయిల్లపల్లి4, పొర్లగడ్డ తండా 5 లక్షల మాత్రమే రావాల్సి ఉంది అంటున్నారు.

మూడు పంచాయతీలకే రైతు వేదికల డబ్బులు ఇవ్వాలట

మండలంలోని మూడు గ్రామ పంచాయతీలకు మాత్రమే రూ.6.20 లక్షలు మాత్రమే రైతు వేదిక డబ్బులు ఇవ్వాల్సి ఉందని అధికారులు అంటున్నారు. అందులో జనగాం కు రూ. 3.50 లక్షలు, వాయిల్లపల్లి 2 లక్షలు,నారాయణపురం 70 వేలు మాత్రమే ఇవ్వాల్సి ఉందని అధికారుల ధ్రువీకరిస్తున్నారు. డబ్బులు ఇచ్చే వరకు పదవి కాలం పెంచాలి (శికిలమెట్ల శ్రీహరి సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు) సర్పంచులు పరువు కోసం లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి గ్రామాలను అభివృద్ధి చేశారు.పెట్టుబడి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. పదవీకాలం పూర్తిగా వస్తున్నది.పెట్టిన పెట్టుబడును రాక పోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. పదవీకాలం ముగిసే నాటికైనా డబ్బులు ఇవ్వాలి లేదంటే డబ్బులు వచ్చే వరకైనా పదవీకాలం పెంచాలి.

రూ.67 లక్షల పెట్టుబడి రావాలి (దోనూరు జైపాల్ రెడ్డి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు)

మండలంలోని సర్పంచులందరూ పరువు కోసం పెట్టుబడులు పెట్టి గ్రామాభివృద్ధి చేశారు. ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు. అప్పులు కట్టలేక సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు.ఒక చిమిర్యాల గ్రామపంచాయతీకే రూ.67లక్షలు రావాల్సి ఉంది.నూతన పంచాయతీ భవన నిర్మాణానికి రూ.24 లక్షలు ఖర్చుపెట్టిన ఒక్క రూపాయి రాలేదు. సర్పంచులకు రావాల్సిన డబ్బులు ఇచ్చాకే ప్రత్యేక అధికారులను నియమించాలి.

ఎంబి అయిన ప్రతి పనికి బిల్లు ఇస్తాం (ఎంపీడీవో రాములు)

గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానాలు ఉండి ఎం బి అయిన ప్రతి పనికి బిల్లులు చెల్లిస్తాం.సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ప్రత్యేక అధికారులు ఉన్నా ప్రభుత్వాన్నించే నిధులు మంజూరి అయిన సర్పంచులకే బిల్లులు చెల్లిస్తాం.తీర్మానాలు లేకుండా చేసిన పనులకు మాత్రం బిల్లులు రావడం కష్టమవుతుంది. పదవీకాలం పూర్తయిన నాటికి ఉన్న తీర్మానాలన్నింటికీ ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

ధర్మారెడ్డి పల్లి కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని గొల్లేపల్లి గ్రామంలోని రామసముద్రం చెరువు లోకి నీరు రాక పంటలు ఎండిపోయి ఇబ్బందులకు గురవుతున్నారని రైతులు ఎమ్మెల్యే ను కోరడంతో వెంటనే గ్రామ సమీపంలో గల ధర్మారెడ్డి పల్లె కాల్వను ఆయన బుదవారం పరిశీలించారు. కాల్వకు మరమ్మతులు చేపట్టి చెరువులో నీటిని నింపి రైతులను ఆదుకుంటానని తెలిపారు. అనంతరం గొల్లేపల్లి సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి తల్లి సదా లక్ష్మమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, వైస్ ఎంపిపి బాత రాజు ఉమా బాల్ నర్సింహా, పాశం సత్తి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బెలిదె నాగేశ్వర్, పలుసం సతీష్, గరిసె రవి,పల్లెర్ల సుధాకర్, దైవాధీనం , రాం బాబు , సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ అధ్యక్షురాలికి ఎంపీటీసీల మద్దతు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలానికి చెందిన వివిధ గ్రామాల ఎంపీటీసీలు తమ సంపూర్ణ మద్దతును ప్రస్తుత మండల పరిషత్ అధ్యక్షురాలు నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్‌కి తెలుపుతూ తీర్మాణం చేసినట్టు తెలిపారు. ఎంపీపీ, ఎంపీటీసీల అభిప్రాయాలు, మండల పరిషత్ తీర్మానాల మేరకే నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కానీ గతంలో పలువురు ఎంపీటీసీలు ఉద్దేశపూర్వకంగా మద్దతు లేదని ఇచ్చిన తీర్మానం చెల్లదని దానికి తమకు ఎటువంటి సంబంధం లేదంటూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. వినతి అందజేసిన వారిలో ఎంపీటీసీలు పాశం శివానంద్(కూనూర్), బొక్క కొండలరెడ్డి(చందుపట్ల), రాసాల మల్లేష్(తుక్కాపురం), పచ్చర్లబోడు తండా ఎంపీటీసీ గుగులోతు సుజాత, బొల్లెపల్లి ఎంపీటీసీ గడ్డమీద చంద్రకళ, నందనం ఎంపిటిసి మట్ట పారిజాత మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు

పాస్టర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి గ్రేస్ చిల్డ్రన్ హెూమ్‌లో భువనగిరి మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల పాస్టర్ల బృందం ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తంగేళ్లపల్లి రవి, పట్టణ ప్రముఖులు బిజీ ఎం డైరెక్టర్ పాస్టర్ జాన్ ప్రసాద్, పాస్టర్ దినాకర్, పాల్ రాజ్, సుదర్శన్, డేవిడ్, సుధాకర్, జాన్సన్, పాల్, ఆంధ్రయ, పోచయ్య పోచంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ చిల్డ్రన్ హెూమ్ పిల్లలు నృత్య ప్రదర్శనతో అకట్టుకున్నారు.

గ్రామాలభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: కుంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్



గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాతాళ్లగూడెంలో ఎమ్మెల్సీ సిడిపి నిధులు 13లక్షల 50 వేలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంభం, జాలుకాల్వలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడంలో గత ప్రభుత్వం విస్మరించిందని, హామీలతోనే కాలం వెళ్లబుచ్చారని, నియోజక వర్గంలో సాగునీటి కాల్వలకు నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో పోచంపల్లి నుండి వలిగొండవరకు డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని, కరోనా సమయంలో గ్రామాలకు రద్దైన బస్సులను అన్ని గ్రామాలకు పునరుద్ధరిస్తామని, నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అన్నీ రంగాలలో అభివృద్ధి పర్చడంలో శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో ఇప్పటికి 2 గ్యారెంటీలను అమలు చేశామని,కొద్ది రోజులలో మిగతా గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపిపి బాథరాజు ఉమా బాల్ నర్సింహా, సర్పంచులు ఉలిపే మల్లెశం, మద్దెల సందీప్ , ఎంపీటీసీ మోటే నర్సింహా, పాశం సత్తి రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, గుర్రం లక్ష్మరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి, బెలిదె నాగేశ్వర్, ఉద్దగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి: రమణి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యార్థులు సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి రమణి అన్నారు. భువనగిరి మండల బస్వాపూర్ గ్రామంలో ఎలిమినేటి లక్ష్మమ్మ నర్సారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు జనవరి 18న శీతాకాలం శిబిరం ప్రారంభమై బుధవారం ముగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ఆ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రమణి మాట్లాడారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల, కళాశాల అధ్యాపకులు అరుణ, సంగీత, ఎలియాజర్, మల్లీశ్వరి, శివ చందు, రాజు, కళాశాల సిబ్బంది శ్రీనివాస్, కళావతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలి: ఎంపీపీ

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



గ్రామాలలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వే సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్పంచుల పదవీకాలం పూర్తి అవుతున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను ఎంపీపీ మంగమ్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిరంజన్ వలి ఎంపీ ఓ పద్మావతి జెడ్పీటీసీ కె సరేందర్ గుప్తా వైఎస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య, ఎంపీటీసీలు యాస కవిత, బండ హంసమ్మ, మర్యాల వెంకటేశ్వర్లు, పల్లెర్ల సత్యనారాయణ, సోలిపురం మల్లారెడ్డి, సర్పంచులు జన్నాయికోడె నగేష్, లగ్గాని రమేష్, భాష బోయిన ఉప్పలయ్య, కోల సత్తయ్య,, సబ్బూరి వెంకటేశ్వర్లు, దెయ్యాల రాజు, సుంకుశాల ఎల్లయ్య,జామ యాదయ్య పెసర గిరిజ,పంజాల స్రవంతి, గణగాని మాధవి, ఎర్ర గీత, దొండ కమలమ్మ,, ఏనుతల ప్రమీల, కలవల రాములమ్మ మండల కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రంలో తనిఖీ



నవతెలంగాణ-ఆలేరు టౌను

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమాన్ కె. జండాగే ఆదేశాల మేరకు బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి దీప్తితో కలిసి మండలంలోని, కొలనుపాక ఆగ్రోస్ రైతుసేవ కేంద్రంను తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి గోడౌన్‌లలో గల ఎరువుల స్టాక్‌ని పరిశీలించడంతో పాటు, రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ నిర్వహకులు సిద్దిరాములు పాల్గొన్నారు.

వద్దిరాజు జన్మదినవేడుకల్లో ...పరమేశ్వర్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

తెలంగాణ రాజ్యసభ సభ్యులు, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా ఆలేరు మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్ బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నేతాజీ యువజన మండలి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండల కేంద్రంలో తన చిన్నతనం నుంచి అమ్మమ్మ వాళ్ల ఇంట్లో ఉంటూ చదువుకొని నేతాజీ యువజన మండలిలో సభ్యులుగా ఉన్న భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మాటూరి గణేష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గణేష్ కుటుంబ సభ్యులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న నేతాజీ యోజనమండలి సభ్యులు చందుపట్ల గ్రామానికి వెళ్లి మిత్రుడు గణేష్‌కు రూ.51 వేలను చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంతం శంతన్ రాజు కార్యదర్శి ఎలిమినేటి మురళీక్రిష్ణ మాజీఅధ్యక్షులుదొంతరబోయిన భాస్కర్ సభ్యులు బత్తిని ప్రదీప్,యాస మహేందర్ రెడ్డి, నాతి మల్లికార్జున్, గడ్డం సతీష్, గట్టు విశాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని అధికారులు సందర్శించాలి



- ఐదవ స్థాయి సంఘం చైర్మెన్ గోలి ప్రణీత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అధికారులు తరచూ ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించాలని ఐదవ స్థాయి (మహిళ, సంక్షేమ శాఖ) సంఘం చైర్మెన్ గోలి ప్రణీత కోరారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో 5వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించగా ఆమె హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించి, పోషక పదార్థాలు పిల్లలకి అందుతున్నాయా లేదా తనిఖీ చేయాలని, పిల్లల బరువు పరిశీలించాలన్నారు. నూతన అంగన్వాడి కేంద్రాల మంజూరుకి ప్రతిపాదనలను అడిగారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో నిర్వహణలో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ జోజప్ప, భువనగిరి సిడిపిఓ స్వరాజ్యం, మోత్కూరు సిడిపిఓ జ్యోష్న, రామన్నపేట సిడిపిఓ శైలజ, ఆలేరు సిడిపిఓ చంద్రకళ, సఖి కేంద్ర నిర్వాహకురాలు లావణ్య, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన వనం నర్సమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా.. మృతురాలి కుటుంబ సభ్యులు వనం సత్యనారాయణ, వనం చండికేశ్వరంలను ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి పరామర్శించి, రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు, కార్యదర్శి నిమ్మల మధు, నాయకులు గంజి చక్రపాణి, పొచబోయిన పరమేశ్, దొమ్మాటి లింగారెడ్డి, గంజి భాస్కర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, అవనగంటి ప్రవీణ్, బండ్ల హరీష్, దేవరకొండ ఉపేంద్ర చారి తదితరులు పాల్గన్నారు.

రాబడిపై కాదు.. భక్తుల అవసరాలపై దృష్టి పెట్టాలి



- అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి క్షేత్రానికి వచ్చే రాబడి కోసం కాకుండా భక్తులకు కావలసిన అవసరాల పట్ల దృష్టి పెట్టాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో పర్యటించిన అనంతరం ప్రెసిడెన్షియల్ అతిథి గృహంలో వైటిడిఎ అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట దివ్యక్షేత్రంలో భక్తులకు కావలసిన అవసరాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. కొద్ది రోజులలో ముఖ్యమంత్రిని ఆహ్వానించి యాదగిరిగుట్ట, బస్వాపూర్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దాతలకు సంబంధించి స్థలాలు వారికి మంజూరు చేస్తే వారే కాటేజీల నిర్మాణం చేసుకుంటారని సూచించారు. యాదగిరిగుట్టలో మంజూరైన కోర్టు కోసం భవనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరుకు సూచించారు. మిషన్ భగీరథ సంబంధించి వేసవి సమీపిస్తున్నందున మల్లన్నసాగర్ నుండి మనకు కావలసిన 16 కిలో మీటర్ల పైప్ లైన్ బ్యాలెన్స్ వర్క్ ఒక నెలలో పూర్తి చేసి త్రాగునీరు అందించాలని ఆదేశించారు. సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి ఆటంకం కలుగకుండా విద్యుత్ ఒవర్ లోడ్ సమస్య లేకుండా చూడాలని, ట్రాన్స్ఫార్మర్ల కోసం విద్యుత్ శాఖకు 5 కోట్లు మంజూరు చేస్తున్నామని, త్వరలో మరో 5 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... వృద్ధులకు, చిన్న పిల్లలు, షుగర్ తదితర వ్యాధులతో బాధపడే భక్తులు స్వామి వారి దర్శనం కోసం ఇబ్బందులు పడకుండా టాయ్లెట్స్ సౌకర్యం, యాత్రికులకు కావలసిన పాలు, ఆహారం, మంచినీరు, అవసరాల కోసం షాపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, చాలా మంది ఉపాధి, షాపులు కోల్పోయారని తెలియచేస్తూ స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు హనమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జీ.వీరారెడ్డి, వై.టి.డి.ఎ. వైస్ చైర్మన్ కిషన్ రావు, యాదగిరిగుట్ట ఇ.ఓ. రామకృష్ణారావు, తోపాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. లినరసింహుని సన్నిధి లో మంత్రి మంత్రి హెూదాలో తోలిసారి గుట్ట కు వచ్చిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి యాదాద్రి శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆయన కు స్వాగతం పలికి ఆశీర్వచనం చేయగా ఈఓ రామక్రిష్ణరావు స్వామి వారి ప్రసాదలను జ్ఞాపికను అందచేశారు. ఆయన వేంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో పాటు జిల్లా స్థాయి అదికారులు దేవస్థానం అదికారులు, కాంగ్రేస్ నాయకులు ఉన్నారు.

అంబేద్కర్ భవన్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- అంబేద్కర్ జయంతి రోజే అంబేద్కర్ భవన్‌ను ప్రారంభిస్తాం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

అంబేద్కర్ భవన్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అంబేద్కర్ జయంతి రోజే అంబేద్కర్ భవన్‌ను ప్రారంభిస్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు సింగన్నగూడెం చౌరస్తాలో అసంపూర్తిగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంట్ నిధుల నుండి అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రూ.60 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం పూర్తి నిర్మాణం కావడం కోసం తాను రూ.40 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ 14 ఏప్రిల్ వరకు ఈ భవనం నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. భవనంలో అన్ని సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆడి తోరియం కు సంబంధించి గతంలో అధికారులు,పాలకులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోవాలని భవన్ పూర్తి అభివృద్ధికి 1కోటి రూపాయలు కేటాయించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య , కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నరసింహ, నాయకులు నాగారం అంజయ్య, డి రాములు, బర్రె సుదర్శన్, దర్గాయి నర్సింగరావు, బుగ్గ మైసయ్య, కర్తల శ్రీనివాస్, చిలకమర్రి గణేష్, కంచనపల్లి నరసింహారావు, కొల్లూరు రాజు, జాలిగం శివ, గ్యాస్ చిన్న, డాకూరి ప్రకాష్, అందే నరేష్, సిరిపంగ నాగరాజు, గోపి బాబు, భూషపాక మల్లేష్ దర్గాయి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ , తంగళ్ళపల్లి రవికుమార్, కూర వెంకటేష్, వడిచర్ల కృష్ణ యాదవ్, కైరంకొండ వెంకటేష్ బిస్కుంట్ల సత్యనారాయణ, జగన్ రవీందర్ రెడ్డి కళ్యాణ్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినిమటో గ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం రూ.15 కోట్లతో నిర్మించనున్న సిద్దిపేట ఆలేరు రోడ్డు కొలనుపాక వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. రానున్న రోజుల్లో ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి మరిన్ని అభివృద్ధి పానులకు శ్రీకారం చుడతామన్నారు. సోములు కవిత కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. సోంటెం సోములు అకాల మరణం పట్ల చింతిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నేను రాష్ట్ర ప్రభుత్వ వైపు, ఆలేరు ఎమ్మెల్యే గా మంత్రి కోమటిరెడ్డి సహకారంతో కొలను పాక అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పెద్దరాంచెర్ల రోడ్డు వద్ద, బైరాన్ నగరం వద్ద బ్రిడ్జిలు కోరుతూ గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి ,మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీపీ గాందామాల్ల అశోకు ఎం పీటీసీలు ఆర్ ప్రశాంత్, సభను ఉద్దేశించి మాట్లాడారు. జి వెంకట శ్రీను పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి స్థాపన పనులు పర్యవేక్షించారు. ఆర్ అండ్ బి ఎస్ సిఇ నరసింహ నాయక్, ఇఈ శంకరయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బిలియా నాయక్, ఏఈలు కరుణాకర్, భరత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, నీలం పద్మా వెంకటస్వామి, ఎంపీటీసీలు ఆరే ప్రశాంత్, సొంటెం కవిత సోములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదే సోమిరెడ్డి,నోముల వాసుదేవ్, ముదిగొండ శ్రీకాంత్, బీజని భాస్కర్, బండ వీర మల్లయ్య, తుంగ కుమార్, గొట్టం విజేందర్ రెడ్డి, జగతయ్య యాదవ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు పరేడ్ మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 75వ భారత గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. 9:15 గంటలకు కలెక్టర్ ప్రసంగం, 9:30 గంటలకు బాల బాలికల సాంస్కృతిక విన్యాస కార్యక్రమాలు 950 గంటలకు ఆస్తుల పంపిణీ శకటాల ప్రదర్శన 10 గంటలకు ప్రశంస పత్రాల ప్రధానం, 10:30 గంటలకు జాతీయ గీతాలపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు ఉదయం 8:30 గంటల లోపు ఆహ్వాన పత్రికతో హాజరుకావాలని కోరారు.

జాతీయస్థాయి అండర్ 19 కబడ్డీ జట్టుకు రాముడునాయక్ ఎంపిక

నవతెలంగాణ-చింతలపాలెం



జాతీయస్థాయి అండర్ 19 కబడ్డీ జట్టుకు మాలావత్ రాముడునాయక్ ఎంపిక య్యాదని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రదాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి బుధవారం తెలిపారు.మండలపరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాలావత్ రాముడు నాయక్ జాతీయస్థాయి కర్నాటక రాష్ట్రం, మాంధ్య జిల్లాలో ఈ నెల 24 నుండి 27 వరకు ఎస్జిఎఫ్ఐ అండర్ 19 బాలుర జట్టుకుఎంపిక అయ్యాడని, జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ లో శిక్షణ పొందినాడని తెలిపారు.అదేవిధంగా జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ లో 20 మంది జాతీయ స్థాయిలో, 30 మంది రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించారు.మండలం నుంచి మంచి క్రీడాకారులను తయారు చేసి భారతదేశం తరపున ఆడించడం తమ క్లబ్ ధ్యేయమన్నారు.

అధ్యాపకుల వివాదంపై విచారణ జరిగిందా..!

- వారిపై తీసుకున్న చర్యలేంటి?
- నెలలు గడుస్తున్నా జాప్యం ఎందుకు..?



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకులు గత కొంతకాలం క్రితం నడిరోడ్డుపై బాహాబాహికి దిగారు. చివరకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.సంఘటన జరిగి సుమారు నాలుగునెలలు కావస్తోంది.. విచారణ పూర్తయ్యిందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పేర్కొంటున్నప్పటికీ నేటికీ వారిపై ఎలాంటి చర్యలు లేవు. అధ్యాపకులు బాధ్యత రహితంగా వ్యవహరిస్తుండడంతో ఆ కళాశాలలో విద్యార్థులకు విద్యాబోధన గాలిలో దీపలా అయ్యింది.

నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగు నెలల క్రితం జరిగిన ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో పాస్ చేపిస్తామని కొందరు అధ్యాపకులు విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి.ఇదే విషయంపై వసూలు చేసిన డబ్బుల పంపకాలలో తేడాలు రావడంతో అధ్యాపకులు మూడు గ్రూపులుగా విడిపోయారు. అందులో ఇద్దరు అధ్యాపకులు బాహాబహికి దిగి ఘర్షణ పడ్డారు. చివరకు పోలీస్ స్టేషన్‌కు చేరారు. అప్పట్లో విషయం పలు పత్రికలలో ప్రచురితం కూడా అయింది. సంఘటన పై విచారణ చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ పేర్కొంటున్నప్పటికీ నేటికీ వారిపై ఎలాంటి చర్యలు లేవు. నెలలు గడుస్తున్న జాప్యం ఎందుకు చేస్తున్నారంటూ విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఆధ్యాపకులు పేద, మధ్యతరగతి విద్యార్థులకు భోధన చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని,ఆరోపిస్తున్నారు.విద్యార్థులకు చదువులు చెప్పకుండా కేవలం డబ్బులు ఇస్తే పరీక్షల్లోపాస్ చేయిస్తామనే ధోరణిలో అధ్యాపకులు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. వాస్తవానికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సంఘటనపై విచారణ చేపట్టినప్పటికీ విచారణను తూతూ మంత్రంగా చేశారని నేటివరకు ఆ నివేదికను పై స్థాయి అధికారులకు పంపలేదని విశ్వసనీయ సమాచారం.అందువల్లే ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నత స్థాయి అధికారులు సదరు ఆధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని జిల్లా వ్యాప్తంగా చర్చ కొనసాగుతూ ఉంది. ఎంక్వయిరీ చేయాల్సిన జిల్లా స్థాయి అధికారి పైనే ఎంక్వయిరీ చేస్తేనే న్యాయం జరుగుతుందా అంటూ విద్యావేత్తలు పేర్కొంటున్నారు. బాధ్యులైన వారిపై అటు చట్టపరంగా ఇటు శాఖ పరమైన చర్యలు తీసుకుంటే అటు విద్యార్థులకు ఇటు ప్రభుత్వానికి జవాబుదారీతనంగా ఉంటే బాగుంటుందని పలువురు విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

విద్యా వ్యవస్థను అభాసుపాలు చేస్తున్నారు..
కంభంపాటి శంకర్ - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన ఆధ్యాపకులు గొడవ పడిన సంఘటన జరిగి నాలుగు నెలలు కావస్తున్న వారి పై అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డీఐఈఓ సమస్య ను కప్పిపుచ్చి, నల్లగొండ జిల్లా లో ఇంటర్ విద్యా వ్యవస్థ అభాసు పాలు కావడానికి కారణమవుతున్నారు.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యా వ్యవస్థ లో అనేక అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. డీఐఈఓ పై వెంటనే విచారణ జరిపించాలి.

ఆర్జెడి కి నివేదిక పంపించాం
దస్రు నాయక్ - జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

చర్యలు తీసుకునేది పై స్థాయి అధికారులే. మేము కాదు.వారు గొడవ పడింది వాస్తవమే.ఆధ్యాపకులు గొడవ పడిన విషయంపై విచారణ చేసి అదే విషయాన్ని ఆర్జెడీకి పంపించాం.

ఇద్దరికీ జీవిత ఖైదు విధించిన పీడీజే కోర్టు

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఇద్దరికి జీవిత ఖైదు విధిస్తూ పీడీజే కోర్టు జిల్లానాయ్యమూర్తి నాగరాజు బుధవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే... నల్గొండ మండలం, బుద్ధారం గ్రామానికి చెందిన పాలేటి విజయపై అదే గ్రామానికి చెందిన ఏండ్లగల తోకల వెంకట్ రెడ్డితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇది చూసిన విజయ చిన్నకుమారుడు తొమ్మిదేండ్ల నాగరాజు తండ్రికి చెప్తా అని అన్నాడు. విజయ, తోకల వెంకట్ రెడ్డి ఇద్దరు కలిసి తేదీ 21.02.2020 రోజున పాలేటి విజయ ఇంట్లోనే టవల్‌తో గొంతునులిమి హత్య చేశారు. చనిపోయిన నాగరాజు మెడకు ఉన్న నల్లటి మచ్చ ను చూసి బుద్ధారం గ్రామస్తులు అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్పటి సీఐ ఎస్.కె మహబూబ్ బాషా వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి వెళ్లారు. బాలుడి తండ్రి వెంకన్న ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేశారు. ఆ కేసులో చార్జ్ షీట్ వేయగా బుధవారం న్యాయస్థానం పీడీజేకోర్టు పాలేటి విజయ, తోకల వెంకట్ రెడ్డి ఇద్దరికి జీవిత ఖైదు విధించింది. ఈ కేసును త్వరిత గతిన పరిశోధన ముగించి చార్జ్ షీట్ వేసిన సిఐ ఎస్ కే భాష, రూరల్ ఎస్ఐ రాజశేకర్ రెడ్డి, ప్రస్తుతం కోర్ట్ నందు సాక్షులను కోర్ట్ నందు హాజరు పెట్టి కేసుకు జీవిత ఖైదు శిక్ష పడే విధంగా చేసిన ప్రస్తుత టూ టౌన్ సీఐ నాగ దుర్గ ప్రసాద్ , ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి, పీడీజే కోర్టు పీపీ నందంపల్లి శ్రీనివాస్ , కోర్ట్ కానిస్టేబుల్ సుమన్, సురేశ్, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ చందన దీప్తి, అభినందించారు. ప్రతి కేసును శిక్ష పడే విధంగా పరిశోధన చేయాలని కోరారు.

'మండల సమగ్రాభివృద్ధికి కృషి'

నవతెలంగాణ-చిలుకూరు



మండల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యక్రమాలలో ఆర్థిక సంఘం నిధుల పై ఎంపీటీసీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. 2024 -2025 సంవత్సరాలకు సంబంధించి మండలానికి 28 లక్షల12 వేల 917 రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు.ఈ నిధులతో ప్రభుత్వం కేటాయించిన 42 పనులలో మండలానికి సంబంధించిన వాటిని ఎంపిక చేసి ఎంపీటీసీలతో తీర్మానం చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.మండలంలో ప్రధానమైన అంశాలపై పనులు ఎంపిక చేసి నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.జానిమియా, ఎంపీటీసీలు పాల్గొన్నారు

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి

నవతెలంగాణ -మిర్యాలగూడ



ఉద్యోగ ఉపాధ్యాయులకు భారంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని షాబు నగర్ పాఠశాలలో ఆ సంఘం పట్టణ సన్నహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఇది పండిట్ పోస్టులు అప్రేడేసన్ చేసి పెండింగ్ బిల్లును వెంటనే మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం పోరాటాలు చేసిందని తెలిపారు త్వరలో శాలిగౌరారంలో జరగనున్న సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు వేదశ్రీ, ప్రధాన కార్యదర్శి కట్ల మధుసూదన్, ఉపాధ్యక్షులు సాజిద్ అలీ, ఉమా శంకర్ సారయ్య , జానకమ్మ, హరి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లు రవికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా క్యాబినెట్ హోదాతో నియమితులైన మాజీ ఎంపీ, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ని హైదరాబాదులో నివాసం వద్ద, ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'సాగర్ నీటిని విడుదల చేయాలి'

నవతెలంగాణ-చిలుకూరు



సాగర్ నీటిని వెంటనే విడుదల చేసి సాగు,తాగు నీటి అవసరాలను తీర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు.బుధవారం మండలకేంద్రంలో ఆపార్టీ ఆధ్వర్యంలో కోదాడ-హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ నాసిని కరుణశ్రీకి అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావుల కింద వరి సేద్యం చేసిన రైతుల పంటపొలాలు నిట్టనిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడకపోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయి గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా తయారైందన్నారు. వెంటనే సాగర్ నీరు విడుదల చేసి గ్రామాలలో ఉన్న చెరువులను నింపి ప్రజల దాహార్తిని ఎండిపోతున్న రైతుల వరి పంటపొలాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు, మండల కార్యదర్శి నాగాటి చిన్నరాములు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు,బత్తిని వెంకటయ్య, ఎగ్గడి లింగయ్యపిల్లి వీరమల్లు, కొండాపురం ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి, గట్టు లింగయ్య, అమరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

- మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో చౌటుప్పల్ వెస్ట్ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలను బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ మండల జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి వెన్ రెడ్డి రాజు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని అన్నారు. దండు మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బురాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్ చౌటుప్పల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొనీ అంజయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ పాల్గొన్నారు.

డ్రైవర్లు భద్రతా నియమాలు పాటించాలి

- ఎంవీఐ రాచకొండ బాబు

నవతెలంగాణ-కోదాడరూరల్



డ్రైవర్లు భద్రతా నియమాలు పాటించాలని ఎంవీఐ రాచకొండ బాబు అన్నారు.బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాబు మాట్లాడుతూ, డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా నియమాలు పాటించాలన్నారు.25 సంవత్సరాలు డ్రైవర్ వృత్తిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎంపికైన బస్సు డ్రైవరు సైదులు ను శాలువా, బుకేతో ఘనంగా సత్కరించారు.ఎస్.ఎస్.రావు మాట్లాడుతూ, ఏకాగ్రతతో బస్సు నడపడం వలన ప్రమాదాలు జరగవన్నారు.ఈ కార్యక్రమంలో డీఎం శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ బి.సైదులు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రెడ్యా ,డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ జీఎం.రావు, డ్రైవర్లు, కండక్టర్లు, పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేటు వద్ద సూర్యాపేట నుండి హైదరాబాద్ కు వెళుతున్న అశోక్ లేలాండ్ వాహనంలో 40 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని తనిఖీల్లో భాగంగా బుధవారం ఎస్ఓటి చౌటుప్పల్ పట్టణ పోలీసులు పట్టుకున్నారు.అశోక్ లేలాండ్ మినీ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్ తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో జరగనున్న ఉపఎన్నికల్లో నవంబర్ 1 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బుధవారం రమణారెడ్డి తెలిపారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్న వారు సైతం తిరిగి ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు.ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకునే వారు ఫారం 18 పూర్తి చేసి ఒక ఫొటోతో సంబంధించిన డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్స్ సాధారణ ఓటు హక్కు జిరాక్స్‌తో జతపరిచి తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. ఓటు హక్కు ఫిబ్రవరి 6వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చన్నారు.

దివీస్ చేయూత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలంలోని మసీదు గూడెం పెద్ద కొండూరు గ్రామాలలో మండల పరిషత్ పాఠశాలల బాలబాలికలకు దివీస్ ఆధ్వర్యంలో డాక్టర్ జయంత్ కుమార్ బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు గూడెం సర్పంచ్ వాకిటి భూలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ దివీస్ చేయూత మండలంలోని అనేక పాఠశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించిందని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు దివీస్ వారు సమకూర్చిన బ్యాగులు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇన్చార్జి వల్లూరి వెంకటరాజు,సాయికృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ డ్రైవర్లకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



డ్రైవర్స్ డే సందర్భంగా నార్కట్ పల్లి ఆర్టీసీ బస్సు డిపోలో బుధవారం విధినిర్వహణలో ఉత్తమ ప్రతభను కనబర్చిన పి.సత్తయ్య ., ఎం ఎస్ రెడ్డిలకు గులాబీ పూలు ఇచ్చి శాలువాతో డిపో మేనేజర్ వెంకటమ్మ ,డిప్యూటీ సూపరింటెండెంట్ నర్సింహులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ హ్యాండ్ యాసిన్ అలీ, టిఐ త్రీచారి, కంట్రోలర్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు. .

అంబేద్కర్‌ను దూషించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

నవతెలంగాణ-నాంపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ ను అసభ్య పదజాలంతో బూతులు మాట్లాడుతూ దూషిస్తూ అల్లర్లకు దారి తీసే విధంగా ప్రవర్తించిన మునుగోడు నియోజకవర్గం తెరట్ పల్లి గ్రామానికి చెందిన పంతంగి అజయ్ పై బహుజన్ సమాజ్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షులు పల్లేటి వినోద్ కుమార్ అధ్వర్యంలో నాంపల్లి పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో నల్లగొండ బీవీఎఫ్ కో కన్వీనర్ పల్లేటి రవి , బీవీఎఫ్ నాంపల్లి కన్వీనర్ దామెర సాయికుమార్ , ప్రధాన కార్యదర్శి నాంపల్లి సైదులు, బిట్ సెల్ రమేష్ ,జహంగీర్ , డేనియల్ ,శివ, రాకేష్ తదితరులు ఉన్నారు.

దళిత మహిళపై అగ్రవర్ణాల వివక్షకు అడ్డుకట్ట వేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపాలిటీ చరిత్రలో ఓ దళిత మహిళ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడం అగ్రవర్ణాలకు దళితుల పట్ల, మహిళల పట్ల ఉన్న వివక్షను తెలియజేస్తుందని మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ అన్నా రు.చైర్‌పర్సన్‌పై పెట్టిన అవిశ్వాసాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చైర్మెన్ రేసులో ఉన్న 31 వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి నివాసం ముందు మహిళలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించి బైఠాయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పెరుమాళ్ళ అన్నపూర్ణ నాలుగేండ్ల కాలంలో అవినీతి లేకుండా అందరికీ అందుబాటులో ఉండి పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిందన్నారు.అగ్రవర్ణాలకు చెందిన నాయకులు దళితుల పట్ల వివక్షను ప్రదర్శిస్తూ మహిళ అని చూడకుండా ఇలా దళిత మహిళను పీఠంపై నుంచి దింపే కుట్రలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ సందర్భంగా పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో పోలీసులు కలగజేసుకుని మహిళలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో దళిత మహిళ నాయకురాలు బొడ్డు రజిని,కంచె సరిత, జయమ్మ ,షేక్ భాను శ్రీ, బోలెద్దు విజయ, వాంకుడోత్ నీలమ్మ, దళిత మహిళ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండల శ్రీశైలం కోరారు. మంగళవారం రాత్రి నిర్వహించిన మునుగోడు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే రైతులకు పెట్టుబడి సహాయంగా ఎకరానికి 15 వేలు ఇస్తానని చెప్పి ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు గడుస్తున్నా ఎకరంలోపు రైతులకు మాత్రమే రైతు బంధుడబ్బులను జమ చేయడం ఏమిటని ప్రశ్నించారు . వెంటనే పూర్తిస్థాయిలో రైతు ఖాతాల్లోకి రైతుబంధు డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాన్నారు. రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు ఎకరానికి 15 వేలను ఇస్తామని ప్రకటించిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలతో మమేకమై తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యాసరాని శ్రీను , వేముల లింగస్వామి , యాట యాదయ్య , యాసరాని వీరయ్య , యాట వెంకన్న , ఎం ప్రవీణ్, యాసరాని వంశీ , శివ , యాట రాజు , శ్రీకాంత్ , శివ తదితరులు పాల్గొన్నారు.

28న టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం

నవతెలంగాణ-హాలియా



శాలిగౌరారం లోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 28న నిర్వహిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం కోరారు. బుధవారం హాలియాలో ఈ సమావేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు వారి మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శులు రాచమల్ల రమాదేవి ,వడ్య రాజు, అనుముల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, జిహెచ్ఎం కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు కొడుమూరి వెంకట్రాంరెడ్డి ,బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల ప్రసాద్, వీరా సింగ్, ప్రశాంత్ కుమార్ ,రామకృష్ణారెడ్డి, చంద్రయ్య ,అంజయ్య, షరీఫ్, రాజా, నాగేశ్వర్,పాల్గొన్నారు.

నకిరేకల్ : ఈనెల 28న శాలిగౌరారంలో జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా విస్తృత కమిటీ సమావేశ పోస్టర్ ను బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నర్సింహమూర్తి,కె.శ్రీనివాస్ నాయకులు రవీందర్, వేణు గోపాల్, భద్రయ్య, ఎల్.నగేష్, బాలాజీ, వెంకన్న, సౌజాత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి అంటే మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం మండలం లోని 20 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన మేటి చందాపురం(ఇందుర్తి) నూతన గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ,అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు శంకు స్థాపన,కొట్టాల గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహవిష్కరణ,లెంకలపల్లి గ్రామంలో 20 లక్షల ఎన్ హెచ్ఎం నిధులతో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని వంద రోజుల్లో పూర్తి చేస్తుందని అందులో అనుమానం లేదని స్పష్టం చేశారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.మండలంలో బెల్ట్ షాపుల బందును పకడ్బందీగా చేపట్టాలని పోలీసులకు సూచించారు. శివన్నగూడెం రిజర్వాయర్ పనులు పూర్తి చేయించి,భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించే బాధ్యత తనదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, తాసిల్దార్ బక్క శ్రీనివాసులు,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,వైద్యులు దీపక్,రాజేష్, ప్రణయ్, ఇందుర్తి సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి,లెంకలపల్లి సర్పంచ్ పాక నగేష్ యాదవ్,ఎంపీటీసీలు సరిత నగేష్,ఏర్పుల శ్రీశైలం పంచాయతీ ఏఈ,కార్యదర్శులు ఉమాదేవి,మల్లేష్,మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్,మండల నాయకులు రాందాస్ శ్రీనివాస్, అనిల్ రెడ్డి,వెంకటంపేట బాలయ్య,బేత వెంకటేశ్ యాదవ్,జైపాల్ రెడ్డి,జమ్ముల వెంకటేష్,సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే ఇవ్వాలని బుధవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా ఆధ్వర్యంలో ఎంపీడీవో సందీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలో అన్ని గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ఆరు ఏడు నెలల నుంచి ఇవ్వకుండా పెండింగ్లో పెట్టారని వినతిపత్రంలో కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు పి ఎస్ ఎం ఎస్ నుండి వేతనాలు చెల్లించాలని కోరారు గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వాల్సిన శానిటేషన్ సామాగ్రిని కూడా తక్షణమే ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాంద్ర శ్రీను గుడ్డేటి పాపయ్య ఎలువర్తి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జనవరి 25. 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని బుధవారం హిల్ కాలనీలోని ఆయన నివాసంలో నందికొండ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. .అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ..నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,మంగత నాయక్,హీరేకార్ రమేష్ జీ,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నందికొండ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్,ఎస్.సి జిల్లా నాయకులు ఆదాసు విక్రమ్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 8 గొర్రెలు మృతి

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలం సోమారం గ్రామంలో బుధవారం గొర్రెల మందపై వీధి కుక్కల దాడి చేయడంతో లక్ష రూపాయల విలువైన గొర్రెలు మృతి చెందాయి. రైతు పుప్పాల బాలనర్సయ్యకు చెందిన జీవాల మందపైన వీధి కుక్కలు గుంపు ఆకస్మిక దాడితో 8 గొర్రెలు మృతి చెందినట్లు ఆయన చెప్పారు. బాధిత రైతును ఆదుకోవాలని పలువురు కోరారు.

సమస్యల పరిష్కారంలో అలసత్యం వద్దు

- సమన్వయంతో పనిచేయాలి
- మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే, జేసి

నవతెలంగాణ -మిర్యాలగూడ



పట్టణంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించవద్దని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా డంపింగ్ సమస్య తీవ్రంగా ఉందని, దాని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దానిని తొలగించాలని కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి సభాదృష్టికి తీసుకొచ్చారు. అభివృద్ధి పనుల్లో వివక్షకుపారని చేసిన పనుల్లో నాణ్యత లేదని దానిపై విచారణ జరిపించాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉందని, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని లో వోల్టేజ్ సమస్య కూడా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జేసీ మాట్లాడుతూ ప్రధాన సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించేందుకు అది అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల ఆలసత్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుద్ధం అస్తవ్యస్తంగా ఉందని, దానిని వెంటనే మెరుగుపరచాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దాలని కోరారు. రాబోయే వేసవికాలంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీళ్లను శుద్ధిచేసి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని కోరారు.అనంతరం కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు సన్మానించారు. మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్ భార్గవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



చైతన్యవంతమైన ఆలోచనతో ఓటు హక్కు వినియోగించుకోవాలి

- రిటైర్డ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్

కోదాడరూరల్ : ప్రజాస్వామ్యంలో ఓటరు చైతన్యవంతమైన ఆలోచనతో ఓటు హక్కు వినియోగించ కున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యాన్ని పొందుతామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. బుధవారం కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం- ఓటు హక్కు ప్రాధాన్యత అనే అంశంపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రచన అయిన యూపీఎస్సీ సివిల్స్ ఎగ్జామ్ ఫైర్ మార్క్స్ హిం ఐఏఎస్ అనే పుస్తకాన్ని కళాశాల సిబ్బందికి విద్యార్థులకు అందించారు. కళాశాలలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.నాగు, రిటైర్డ్ ఇంటర్ విద్యాధికారి రాజారాంసింగ్,నిర్మల, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు, సైదమ్మ, ఎస్ఎం రఫీ, రిటైర్ హెడ్మాస్టర్ ప్రకాష్, రిటైర్డ్ సైనికాధికారి రమేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీరప్ప మృతి బాధాకరం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



వల్లూరి బీరప్ప మృతి బాధాకరం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.బుధవారం గట్టుప్పల మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో వల్లూరి బీరప్ప(70) అనారోగ్యంతో మృతిచెందారు. బీరప్పమృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీరప్పగొర్రెల మేకల పెంపకదారుల సంఘంలో పనిచేశారని, సీపీఐ(ఎం)లో ఉంటూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అంత్యక్రియలు ఆయన స్వగ్రామంలో గురువారం జరుగుతాయని, పార్టీ ముఖ్య కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రేణులుసకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శికట్ట నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సలీం, బోల్గురి నరసింహ, పగిళ్ల శ్రీనివాస్, వచ్చిన బీరప్ప,అచ్చిన శ్రీనివాస్, వల్లూరి నరసింహ, వల్లూరి శ్రీశైలం, బొట్టు శివకుమార్, బండారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

క్యాంపునకు తరలిన కౌన్సిలర్లు

- కౌన్సిలర్ల కొనుగోలుకు లక్షల్లో బేరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పురపాలక సంఘాల అభివృద్ధి అధోగతి పాలో అయింది. గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న ఆలేరు కౌన్సిల్ సభ్యులు పురపాలక సంఘం చైర్మన్ పైన గుర్రుగా ఉన్నారు. ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వసువరి శంకరయ్య పై కాంగ్రెస్ , బిజెపి,బిఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే ని కలిసిన సంగతి పాఠకులకు విధితమే ఈనెల 27వ తేదీన అవిశ్వాస తీర్మానంలో బాలా నిరూపణ చేసుకోవాలని కోరుతూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా, చైర్మన్ కుర్చీ కోసం పెద్ద ఎత్తున బేరసారాలు నడుస్తుండడంతో, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యతో పాటు వార్డు కౌన్సిలర్లు, ఎర్ర దయామని దేవదానం 2, జూకంటి శ్రీకాంత్11, దాసి నాగలక్ష్మి సంతోష్ 8, రాయపురం నరసింహులు6, బెంగళూరు, గోవా ఇతర ప్రాంతాలకు టూరు వెళ్లినట్లు ఆలేరు పట్టణంలో పెద్ద ఎత్తున ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ చైర్మన్ కొరకు లక్షలు వెచ్చించినప్పటికీ ఒరిగేదేమీ లేదు అంటూ మరికొంతమంది కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఐక్య పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ లబ నష్టాల పై బేరుజు వేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ పదవి కొరకు పెద్ద ఎత్తున లావాదేవీల చర్చ నడుస్తుంది. అంగట్లో సరుకులు లాగా మున్సిపల్ కౌన్సిలర్ల బేర సారాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ప్రజా సమస్యల గాలికి వదిలి చైర్మన్ కుర్చీ కొరకు కొట్లాడుకుంటున్నరని ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్న పరిస్థితి పట్టణంలో నెలకొంది.

డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేయాలి



- గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి
- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల కోసం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు వెంటనే గొర్రెల పంపిణీ చేయాలని,గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని గొర్రెలమేకల పెంపకందారుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం సూర్యాపేటలోని వృత్తిదారుల కార్యాలయంలో కోడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీడీలు చెల్లించిన గొల్ల కురుమలు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఉండగా సూర్యాపేట జిల్లాలో 342 మంది ఉన్నారని తెలిపారు. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 342 మంది ఒక్కొక్కరు రూ. 43,750 చొప్పున రూ. 1,49,62,500 రూపాయలు ప్రభుత్వ ఖాతాలో జమచేసి గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం డీడీలు చెల్లించిన గొల్లకురుమలందరికీ రైతుబంధు మాదిరిగానే గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవఅధ్యక్షులు వేల్పులవెంకన్న, సంఘం నాయకులు, బొల్లం లింగయ్య ఎడ్ల కృష్ణయ్య మల్లేష్,గుండెబోయిన స్వామి పాల్గొన్నారు.

సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు పరిష్కరించాలి

- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



జిల్లాలో సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ చందనా దీప్తి పోలీస్ అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని పేర్కొన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌బీ డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, డీఎస్పీ విఠల్ రెడ్డి,నల్లగొండ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డీసీఆర్‌బీ డీఎస్పీ సైదా, సీఐలు , ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజలు ఆమోదించేట్టుగా మున్సిపాలిటీల బడ్జెట్ ఉండాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



మున్సిపాలిటీలు ప్రజల అవసరాల అనుగుణంగా ఉండేటట్లు అంచనా బడ్జెట్ రూపొందించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంక, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు మున్సిపాలిటీలలోని ప్రజలకు అవసరాలకు అనుగుణంగా వాస్తవాలకు దగ్గరలో ఉండేలా అంచనా బడ్జెట్ రూపొందించాలనిపేర్కొన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు.మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి సరఫరా సక్రమంగా జరిగేటట్లు చూడాలన్నారు. అన్ని మున్సిపాలిటీలలో ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ మార్కెట్, మురుగునీటి శుద్ధి జలబాండగారాలు, వైకుంఠధామాలను, అలాగే ఆధునిక దోబీగాట్లలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. రానున్న సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా ఉత్తమమైన జాతీయ ర్యాంకు సాధించినందుకు తగిన ప్రణాళిక ఏర్పాటు చేసుకొని తగనుగుణంగా మున్సిపల్ అధికారులు పనిచేయాలని, ఘన,వ్యర్ధపదార్థాల నిర్వహణలో భాగంగా తడి పొడి చెత్తను వేరుచేసి ఇంటింటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం నిర్మాణాత్మకంగా 100 శాతం చేయాలన్నారు. పట్టణాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్లు వార్డులలో ప్రతిరోజు ఉదయం పర్యటించాలని ఆదేశించారు. పట్టణాలలో ఆసిపన్ను వసూళ్లు సకాలంలో 100 శాతం పూర్తి గా చేయాలన్నారు. పాత బకాయిలపై ప్రత్యేక డ్రైవ్ ద్వారా వసూలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు సూర్యాపేట రామానుజలరెడ్డి ,కోదాడ వెంకటేశ్వర్లునాయక్, తుంగతుర్తి దండు శ్రీను, నేరేడుచర్ల వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

- దళిత బంధుపై విచారణ జరిపిస్తాం

నవతెలంగాణ-తిరుమలగిరి




మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం వాడీవేడిగా నిర్వహించారు.సమావేశానికి వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత అధ్యక్షత వహించగా సర్వసభ్య సమావేశానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు హాజరై ప్రసంగించారు. తిరుమలగిరి మండలంలో దళితబంధు పథకంలో జరిగిన అవినీతిపై త్వరలోనే విచారణ జరిపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం దళిత బంధు పథకంలో భాగంగా తిరుమలగిరి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి దళిత కుటుంబాలకు దళితబంధు పథకాన్ని అందించారన్నారు. అందుకుగాను రూ.250 కోట్లను మంజూరు చేసిందన్నారు. కానీ మంజూరులో భాగంగా ఈ పథకం లో లబ్ధిదారులకు న్యాయం జరగకుండా కేవలం ఒక్క వ్యక్తికి ఆరు నుంచి రూ.7లక్షలు మాత్రమే ఇచ్చి మిగతా డబ్బులు కాజేసారని చెప్పారు.రూ.250 కోట్లలో కేవలం రూ.140 కోట్లు మాత్రమే లబ్దిదారులకు చేరినాయని, రూ.110 కోట అవినీతి జరిగిందన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దళిత బంధులో జరిగిన అవినీతిపై నష్టపోయిన బాధితులు తమకు ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ విషయమై సంబంధిత అధికారులను ఫిర్యాదులను తీసుకోవాల్సిందిగా ఆదేశించడంతో పాటు బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ సమావేశంలో ఈ విషయమై ఈనెల 30 వరకు తమకు పూర్తి నివేదిక అందించాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ఎమ్మెల్యే కోరారు.అలాగే దళితబంధు లబ్దిదారులకు మిగతా డబ్బులు ఆయా దుకాణదారులు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో ఎంతటి వారినైనా శిక్షించక తప్పదని హెచ్చరించారు.అలాగే తిరుమలగిరి మండలంలో 2021 నుండి 2023 వరకు ధాన్యం కొనుగోలులో జరిగిన అవకతలపై సంబంధిత అధికారులు తమకు పూర్తిగా నివేదిక ఇవ్వడంతో పాటు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారో తమకు అందజేయాలని కోరారు. అలాగే జాజిరెడ్డిగూడెం మండల విద్యాధికారిని ఎంఈఓ పదవి నుండి తొలగించాలని డీఈఓను కోరారు. అలాగే తిరుమలగిరి మండలంలో ఈ సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు మండల విద్యాధికారితో పాటు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.అలాగే తాను త్వరలో తిరుమలగిరి మండలంలో ఉన్న అన్ని గిరిజన తండాలలో పర్యటించి తండాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.సమావేశంలో ప్రజాప్రతినిధుల తో పాటు అధికారుల నుండి సమస్యలను తెలుసుకొని వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సర్పంచులకు గ్రామపంచాయతీ పెండింగ్లో ఉన్న కాయిలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన అభయహస్తానికి సంబంధించి మండలంలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తూ అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని అందే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి, ఎంపీఓ మారయ్య మండలవ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పీఆర్ఏఈ రవి పాల్గొన్నారు.

అవిశ్వాస తేదీ ప్రకటించాలంటూ ఏఓకు వినతి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 20న భువనగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు పై మెజార్టీ ఎంపీటీసీలు అవిశ్వాసాన్ని కోరుతూ ఆర్డిఓ కి వినతి పత్రం అందజేసినట్లు, వెంటనే అవిశ్వాస సమావేశ తేదీని ప్రకటించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఏ ఓ జగన్మోహన్ కు ఎంపీటీసీలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు సామల వెంకటేష్, ఉడత శారద ఆంజనేయులు, కంచి లలిత మల్లయ్య, గునగుంట్ల కల్పన శ్రీనివాస్, రాంపల్లి కృష్ణ లు పాల్గొన్నారు.



బాల కార్మికులతో పని చేయిస్తే కఠిన చర్యలు


నవతెలంగాణ-బొమ్మలరామరం

బాల కార్మికులతో పని చేపిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎంఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బుధవారం బడిబయటి పిల్లల సర్వే లో భాగంగా చీకటిమామిడి, లక్ష్మితండ, సోలిపేట,బండాకాడిపల్లి గ్రామాల పరిధిలోని ఇటుకబట్టిలను సందర్శించి బడి బయటి పిల్లాల్ని గుర్తించడం జరిగింది.అనంతరం ఇట్టికబట్టీల యాజామాన్యలతో వర్క్ సైట్ పాఠాశాలల ఏర్పాటు గురించి మాట్లాడి, ఇటుక బట్టీలోనే పాఠశాల ఏర్పాటు చేసి బడిఈడు పిల్లలను చేర్చాలని తెలిపారు.బాల కార్మికులతో పని చేపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాలు వేంకటేష్,రమేష్, సిఆర్ పి లు విశ్వరూపం,జహంగీర్ పాల్గొన్నారు.

కుటుంబకలహాలతో ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కుటుంబ కలహాలతో ఉరేసుకుని ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.ఎస్ఐ నర్సింగ్ వెంకన్న గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన అర్రురి సైదులు(41) సూర్యాపేటలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబసభ్యులతో కలిసి పట్టణంలోని అంజనాపూరి కాలనీలో నివాసం వుంటున్నాడు.కాగా మంగళవారం రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో తన తండ్రి అర్రురి జానకిరాములుకు ఫోన్ చేసి నా కుటుంబ కలహాల వలన బావి వద్ద ఉరి వేసుకుని చనిపోతున్నానని చెప్పి ఫోన్ కట్ చేసినట్లు, మళ్ళీ ఫోన్ సమాధానం ఇవ్వకపోవడంతో సలిగంటి విజయ్‌కుమార్‌తో కలిసి బావి వద్దకు సుమారు 3 గంటలకు వెళ్ళగా వేప చెట్టుకు ఊరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. కాగా మృతుడికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న కుమార్తె, బీటెక్ సెకండియర్ చదువుతున్న కుమారుడు ఉన్నారు.మృతదేహాన్ని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి జానకిరాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.



'రేషన్‌డీలర్లపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు రేషన్ షాపుల ద్వారా రేషన్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా పట్టణంలో రేషన్ డీలర్లు సిండికేట్ గా మారి పేదలకు రేషన్ ఇవ్వకుండా రేషన్ బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలోని కృష్ణ టాకీస్ ఏరియాలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ రేషన్ షాపు ద్వారా మనిషికి 6 కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉండగా,పట్టణంలోని రేషన్ డీలర్లు అందరూ కుమ్మక్కై బియ్యానికి బదులు పేదలకు కేజీకి రూ.10 చొప్పున నగదు ఇస్తున్నారని విమర్శించారు.ఇదేంటని ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమని డీలర్లు బెదిరిస్తున్నారని విమర్శించారు.జిల్లా కేంద్రంలో రేషన్ డీలర్లు నిస్సిగ్గుగా బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నా రెవెన్యూ అధికారులు, జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి సుందరయ్య, వెంకటమ్మ, ధనమ్మ, రాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర మట్టి పనివారల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట డివిజన్ వడ్డెర మట్టి పనివారల సంఘం నూతన కమిటీనీ బుధవారం ఆ సంఘం కార్యాలయంలో మాజీ అధ్యక్షులు కుంచం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం విలేకర్లతో ఆయన మాట్లాడారు.నూతన అధ్యక్షులు శివరాత్రి విజయ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సంఘం సభ్యులకు ఏ ఒక్క చిన్న సమస్య ఉన్న నేరుగా నన్ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొంత శీను, ప్రధాన కార్యదర్శి గుంజు రాజు, కోశాధికారి గుంజ శివరాజు, గౌరవాధ్యక్షులు కుంచం వెంకన్న, ఆర్గనైజింగ్ సభ్యులు సూర వెంకన్న, సహాయ కార్యదర్శులు కుంచం రమేష్, శివరాత్రి శ్రీను, శివరాత్రి లింగయ్య, కొరదల బాలరాజు,కుంచం సురేష్, శివరాత్రి సాయి,ఇరగదిండ్ల రమేష్,కుంచం రాజు, శివరాత్రి రేణుబాబు,శివరాత్రి భిక్షం, శివరాత్రి వెంకన్న, శివరాత్రి శంకర్, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా టీఎస్‌జేఏ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గల కిరాణం మర్చంట్ భవనంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి ప్రతి సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికీ సొంత ఇండ్లు లేక అధ్యయనల్లో కాలం గడుపుతున్న జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నాం ‘న్నారు.. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఉచిత హెల్త్ కార్డులు ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ గుర్తింపు కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు (ప్రెస్ క్లబ్)నిర్మాణాలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొరివి సతీష్ యాదవ్,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి,సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్.నాగబాబు, సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు బరిగల విజయ్‌కుమార్,గరిడేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి సైదయ్య,సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు పడిసిరి వెంకట్, సూర్యాపేట పట్టణ ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుసూదన్,సహాయ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మాటూరి రామ నరసయ్య (50) అనారోగ్యంతో ఈనెల 15న మృతి చెందగా, ఆయన కుటుంబానికి మాటూరి బ్రదర్స్ సంఘం తరఫున రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మాటూరి నాగరాజు, ఉపాధ్యక్షులు మాటూరి కుమార్, సభ్యులు మాటూరి చంద్రయ్య, ఎల్లేష్, మహేష్, మహేందర్, చంద్రమౌళి, రాజకుమార్‌లు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-రాజాపేట

జాల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని, గ్రామీణ ప్రాంతాలలో ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు బుధవారం ఆయన శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లక్ష్మాపూర్‌లోని ఆర్‌విఎం చారిటబుల్ ట్రస్ట్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధమల నర్సింహులు మార్కెటింగ్ మేనేజర్ మంచి గళ్ళ లక్ష్మణ్ కనకయ్య సంతోష్ కుమార్ వైద్యులు రుక్మిణి హన్సి జాస్మిన్ శ్రీ రమ్య వైష్ణవి సిబ్బంది పాల్గొన్నారు.

'పది ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. బుధవారం పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ప్రత్యేక అధికారిగా విద్యార్థులకు అందిస్తున్న విద్యా,వసతి, సౌకర్యాలను వసతి గృహ సంక్షేమఅధికారి వంగపల్లి పద్మతో కలిసి పరిశీలించి మాట్లాడారు.విద్యార్థులను ఏ,బీ,సీ గ్రూపులుగా విభజించి వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, స్వరూప,రేణుక, పద్మ,స్వాతి,ఉషా తదితరులు పాల్గొన్నారు.

టీజేఎస్ఎస్ సంక్షేమ సంఘం బాధ్యుడిగా నవాబు జానీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ నియోజకవర్గం టీజేఎస్ఎస్ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాధ్యుడిగా నవాబ్‌జానీని నియామకం చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అడ్ హక్ కమిటీ ఎలక సైదులు తెలిపారు.ఈ సందర్భంగా నవాబ్ జాని మాట్లాడుతూ మిగతా సంఘాల జర్నలిస్టులు,నాయకుల సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ సంఘం బలోపేతానికి పాటుబడతానన్నారు.



ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని సీసీరెడ్డి పాఠశాల నందు ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్నిజిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క 8 ,9, 10 ,11 , 12 గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ఆర్బిఎస్ కి మెడికల్ టీం వారు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఐరన్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతిరోజు వందమంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓఎంసీహెచ్ డాక్టర్ నాజియా, ఎంఈఓ సలీం, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శైలజ, డాక్టర్ అశోక్‌కుమార్, ఫార్మాసిస్ట్ మంగమ్మ, ఏఎన్ఎం కుర్షిదా,ఆశాస్,సావిత్రి,నాగేంద్ర, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలో నిఖిల్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జడ సంతోష్, నాయకులు నీల దయాకర్, బందెల రాములు, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, సాల్వేరు అశోక్, బొడ్డు అల్లయ్య, ఎండి ఇనాయత్ పాల్గొన్నారు.

ఐరన్ ట్రాక్‌ను దొంగిలించిన దుండగులు

- **పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు**

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని నీటి సరఫరా డివిజన్‌కు సంబంధించి నీటి మోటార్ల ట్రాక్‌ను గుర్తు తెలియని దుండగులు అపహరించారు.హిల్ కాలనీ పాత ఫిల్టర్ హౌస్ దిగువ భాగాన గతంలో నీటిని పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగేది. నూతనంగా పైలాన్ కాలనీలో ఫిల్టర్ హౌస్ ఏర్పాటు చేసిన అనంతరం హిల్ కాలని ఫిల్టర్ హౌస్ నుండి నీటిని సరఫరా చేయడం ఆగిపోయింది. నీటి సరఫరా విభాగానికి చెందిన ఓ అధికారి కార్యాలయం, సిబ్బంది అక్కడే తమ విధులు నిర్వహిస్తుంటారు. ఈ కార్యాలయం దిగువ భాగాన కృష్ణా నది ఒడ్డున నుండి పాత ఫిల్టర్‌హౌస్ వరకు సుమారు కిలోమీటర్ మేర నీటి మోటార్‌ను ఏర్పాటు చేశారు.డ్యామ్ నీటిమట్టం పెరిగినప్పుడు, తగ్గినప్పుడు పైకి, కిందికి కావాల్సిన రీతిలో మోటార్‌కు నీరు అందే విధంగా ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మోటార్ మరమ్మతులకు గురైనప్పుడు పైకి ఫిల్టర్ హౌజ్ దాకా తీసుకొచ్చే విధంగా ఇనుప స్తంభాలతో ఐరన్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. అయితే ఆ ఐరన్ ట్రాకులను గత కొంతకాలంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కిలోమీటర్ పైగా స్తంభాల ట్రాకులను గ్యాస్ వెల్డింగ్‌తో ముక్కలుగా కట్ చేసి అపహరించారు. సుమారు లక్షల రూపాయలు విలువ చేసే ఐరన్ ట్రాక్‌ను ముక్కలుగా చేసి కృష్ణానది ఒడ్డున నుండి పైకి తీసుకురావడం అంతా సులభమైన పని కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల కింద స్థానికులు ఈ వ్యవహారాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేసిన సకాలంలో స్పందించకపోవడం ఫిల్టర్ హౌస్ కు కూతవేటు దూరంలోనే ఈ దొంగతనం జరగటం స్థానికులకు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇదే విషయాన్ని కొంతమంది స్థానికులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన సంభందించిన అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్ఎస్‌పీ ఉన్నత స్థాయి అధికారులు లోతుగా విచారణ చేపట్టి ప్రభుత్వ ఆస్తులను అపహరించిన వ్యక్తులను, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి...హీరేకార్ రమేష్ జి,కౌన్సిలర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి మోటార్ కోసం లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన ఐరాన్ ట్రాక్‌ను అపహరించిన దొంగలను,సహకరించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి.దొంగతనం జరిగిన సమయంలో వీధుల్లో ఉన్న సిబ్బందిని కూడా విచారించాలి. నందికొండలో అపహరణకు గురౌతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి.

ఆత్మకూర్ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండలని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆత్మకూర్ మండలని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ ఫంక్షన్ హాల్, మండలంలోని మోదుగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనీ అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నెల రోజుల్లో ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులను, ఫంక్షనల్ అభివృద్ధికి పది లక్షల నిధులను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా సర్పంచులు జన్నాయి కోడే నగేష్ మామిడి లలిత మోహన్ రెడ్డి ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి ఉప సర్పంచ్ దొంతర బోయిన నవ్య భాస్కర్ పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి డిసిసి జిల్లా ప్రెసిడెంట్ అండెం సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

రూ.20వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో ఆవుదొడ్డి రాములు తల్లి మరణానికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ రాష్ట్రనాయకులు చల్లాతేజ రూ.20వేల ఆర్థికసహాయం అందజేశారు అదేవిధంగా .నార్కట్ పల్లి పట్టణంలో చింతకింది సుమన్ తల్లి అంబ మరణానికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య పాల్గొన్నారు.

శిలల గుర్తింపు పై శిక్షణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రెనింగ్ ఇన్సిట్యూట్ సౌజన్యంతో బుధవారం ఎంజీయూ జియాలజీ విభాగం ప్రథమ సంవత్సరం విద్యార్థులు నల్లగొండ పరిసర ప్రాంతాల్లో క్షేత్ర పర్యటన చేశారు. హైదరాబాద్ కు చెందిన సీనియర్ పెట్రాలజిస్ట్ జే కే అరవింద్ ఆధ్వర్యంలో జనవరి 23 నుండి 25 వరకు మూడు రోజులపాటు జరుగుతున్న విద్యార్థులకు క్షేత్ర పరిశీలన లో నల్గొండ జిల్లా పరిధిలోని పిట్టంపల్లి, గుమ్మల బావి, దాసరి గూడెం పరిసర ప్రాంతాలలోని వివిధ రకాల శిలలను ఎలా గుర్తించాలి, వాటి వయసును అంచనా వేయడం శిలలలోని కణిజాలను గుర్తింపు వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి చొరవ తీసుకున్న అధ్యాపకులను ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అభినందించారు. క్షేత్ర పర్యటనకు సహకరించిన ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.కే మధుసూదన్ రెడ్డి, డాక్టర్ జి. మచ్చేందర్, డాక్టర్ ఎం. ఆంజనేయులు, జి సుధాకర్ బి. వెంకటేష్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

తహసీల్దార్ గాజుల ప్రమీల

నవతెలంగాణ-త్రిపురారం

రేషన్ డీలర్లు సమయ పాలన పాటించాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో రేషన్‌డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పడినటువంటి గ్రామ పంచాయతీల్లో నూతన రేషన్ షాపులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అన్ని రేషన్ దుకాణాల్లోనూఈ కేవైసీ పూర్తి చేయాలని కోరారు. సమయపాలన పాటించనీ వారిపైన ఒకరి బదులు ఒకరు రేషన్ షాపు నడిపిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గాద సైదులు, మండల గిర్దావర్ గుండబోయిన సైదులు, డీలర్లు దశరథ, హుస్సేన్, శ్రీను, వెంకన్న, యూసుఫ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపా ధ్యాయ ఫెడరేషన్ జిల్లా విస్తృత కమిటీ సమావేశం పోస్టర్‌ను మండలంలోని యాద్గార్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 28న ఆదివారం శాలిగౌరారం లోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, జిల్లా కార్యదర్శి ఆడావత్ చిన వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసంగం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్వాయి శ్రీనివాసు , మలిగిరెడ్డి ప్రతాపరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు గారు, సీనియర్ నాయకులు పి. వెంకటయ్య, టి. శ్రీశైలం, కె. ప్రశాంతి, ఎం. హరిణి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని కలిసిన దైద రవీందర్

నకిరేకల్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనున్న శాలువాతో సన్మానించారు.

టీఎస్‌యూటీఎఫ్ గుండ్లపల్లి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -డిండి

టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభను బుధవవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ గేర నర్సింహ మాట్లాడుతూ సీపీఎస్ ని రద్దుచేసి, పాత పెన్షన్ అమలు చేయాలని, బదిలీలు, ప్రమోషన్లను చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గుండ్లపల్లి మండల శాఖ ఎన్నికను ఎన్నికల అధికారి గిరి యాదయ్య ఆధ్వర్యంలో జరిగాయి. గుండ్లపల్లి మండల అధ్యక్షులుగా గండమల్ల రామారావు, ప్రధాన కార్యదర్శిగా పవన్ నారోజు, ఉపాధ్యక్షులుగా కాంపల్లి జయరాజు, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎం. సుజాత, కోశాధికారిగా వి.శ్రీనయ్య, మహిళా కన్వీనర్‌గా ఉషారాణి, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ గా బి.యాదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు, డిండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పెంటావతి, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, లచ్చిరాం, మురళి, అంజయ్య ధనలక్ష్మి, యాదయ్య జ్యోతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



భువనగిరిలో..

నవతెలంగాణ-భువనగిరి

బాలికలు విద్యతోపాటూ సంఘంలోని స్థితిగతులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు కోరారు. బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా విద్యాశాఖ జిల్లా బాలల సంరక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరిలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలిక సంరక్షణ హక్కులు పోషకాహారం మొదలగు అంశాలపై న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. వారం రోజులుగా బాలికలకు స్కిట్ గ్రూప్ డిస్కషన్ పోటీలపై జిల్లా వ్యాప్తంగా ఉన్న బాలికలకు ఫైనల్ పోటీని నిర్వహించారు. ఔఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు మాట్లాడారు. అనంతరం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి మాట్లాడారు. జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య మాట్లాడారు. బాలల సంక్షేమ కమిటీ అధ్యక్షులు బి. జయశ్రీ మాట్లాడుతు తమ సంస్థ బాలల సంక్షేమానికై చట్ట ప్రకారంగ విధులు నిర్వర్తిస్తూ కృషి చేస్తున్నట్లు తెలిపారు. భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ న్యాయ సహాయం అందచేయటములో న్యాయవాదులు ప్యానల్ న్యాయవాద వ్యవస్థ ద్వారా సేవలు అందిస్తున్నారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి డా. కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బడి మానేసిన బాలికలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్చటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిట్ మరియు గ్రూప్ డిస్కషన్ లో గెలుపొందిన విద్యార్థినలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు బహుకరించారు. శ్రీఫౌండేషన్ ఫౌండర్ బి. శ్రీనివాస రావు నాప్కిన్ వెండింగ్ మిషన్ పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, డి. డబ్ల్యూ. ఒ అన్నపూర్ణ, జి. సి. డి. ఒలు నిర్మల జ్యోతి, రాధ, కళాశాల ప్రిన్సిపాల్ వహేద, భువనగిరి రూరల్ ఎస్.ఐ రాఘవేందర్ పాల్గొన్నారు.

రామన్నపేట: బాలికలు అన్ని రంగాలల్లోనూ ప్రతిభ కనబరిచి ప్రగతి సాధించాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ చందన అన్నారు. బుధవారం బాలికల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు, మహిళలకు బాల్యవివాహ వ్యతిరేక చట్టాలు, గర్భ నిర్ధారణ వ్యతిరేక చట్టాల, ర్యాగింగ్ పట్ల, ప్రేమ వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండి తమ లక్ష్యం సాధన కోసం కృషి చేయాన్నారు. న్యాయవాది మామిడి వెంకటరెడ్డి అధ్యక్షత నిర్వహించిన ఈ సదస్సులో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, దంతూరి సత్తయ్య, బాలగోని సాయి, కోర్టు కానిస్టేబులు చారి, కోర్టు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: బాలకలు అన్ని రంగాల్లో విజయం సాదించాలి అని మహిళా శిశు సంక్షేమ శాఖ 5వ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గోళి ప్రణీత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్య సంస్థల లో 'జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాలికలు అక్షరాస్యత,ఆరోగ్య పరంగాను లింగ వివక్షలోను వెనుకంజలో ఉన్నారన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ క్రిడల్లో గెలిచిన వారికి శాలువా ప్రశంసా పత్రాలను మెడల్స్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిషు సంక్షేమ శాఖ అధికారి అన్నపూర్ణ, జిల్లా కోఆర్డినేటర్ హర్ష , జెండర్ స్పెషలిస్ట్ నికిత, సుమలత, పుష్ప, ప్రాజెక్టు అధికారులు స్వరాజ్యం, చంద్రకళ, శైలజ ,తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ యాదాద్రి భువనగిరి కేజీబీవీలో కే దశరథ రామయ్య (సీనియర్ సివిల్ జడ్జి) ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ పదవ తరగతి అడ్డగూడూరు విద్యార్థినీలు జి మనీషా, దివ్య గాయత్రి, గౌతమి, వైష్ణవి, పూజిత, అక్షయ, దివ్యశ్రీ లు బాలికలపై లైంగికదాడులు అనే అంశంపై స్కిట్ ప్రదర్శించి రెండవ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి జయరాజ్, అడిషనల్ జిల్లా జడ్జి మారుతీ దేవి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నాగేశ్వరరావు, కవిత, సి డబ్ల్యూ సి చైర్పర్సన్ జయశ్రీ, డీఈవో నాగార్జున రెడ్డి, నిర్మల, జిఈసిఓ రాధా, జిహెచ్ఎం నిర్మల జ్యోతి, కేజీబీవీ అడ్డగూడూర్ ప్రత్యేక అధికారిని సిఆర్టి కవిత తదితరులు పాల్గొన్నారు.

చండూరు : సమాజంలో బాలికలు లేకుంటే భవిష్యత్తు అంధకారమే అని ఎంపీటీసీ గొరిగే సత్తయ్య అన్నారు. బుధవారం గట్టుప్పల్ మండలంలోని కొండాపురం, గుంద్రపల్లి,తేరటుపల్లిలోని అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయబాలికల దినోత్సవం బేటిబచావో బోటిపడావో కార్యక్రమం నిర్వహించారు. తెరటిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ మాట్లాడారు. అంగన్వాడీ టీచర్ ప్రమీల అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సదాకర్ రెడ్డి ఉపాధ్యాయులు లచ్చి రామ్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ పాండురంగ రాణి మండలి కృష్ణ, సూపర్‌వైజర్లు శిరీష, సుజాత, వీబీకేలలిత,నాగమణి, రవణపాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి ,జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, పీఈటీఉపాధ్యాయురాలు, అంగన్వాడి టీచర్స్ నారాయణమ్మ, శోభ,రమాదేవి, మణెమ్మ, రేణుక ,కిషోరా బాలికలు పాల్గొన్నారు.

డిండి : జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు డిండి మండలంలోని అన్ని అంగన్వాడీకేంద్రాల్లో ప్రైమరీ స్కూల్లో, హైస్కూలలో బ ం ద. ఎా ం ం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్లు ేం ణ ం కా ెం డ్డి మాట్లాడారు. మండలంలోని చెరుకుపల్లి హైస్కూల్లో, కేజీబీవీ స్కూల్లో బాలిక దినోత్సవ సందర్భంగా ఆటలు, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూలు హెడ్మాస్టర్లు పెంటావతి, అడపాల రాంరెడ్డి, ప్రిన్సిపాల్, టీచర్లు, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, సత్యవాణి, చంద్రకళ, లావణ్య పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : బాలికల దినోత్సవం సందర్భంగా మండలం లోని వలిపాకల ఏపూరి గ్రామాలలో మహిళా సాధికారత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వనిపాకల సర్పంచ్ మేడి లింగమ్మ, మాజీ సర్పంచ్ కట్టంగూరి మల్లేష్ , డాక్టర్ శివాని, స్కూల్ టీచర్ రవీందర్ ,అంగన్వాడీ టీచర్లు మేడి జానకమ్మ ,ఆశ వర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని ఎంచుకొని సృజనాత్మకతతో కూడిన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూపర్‌వైజర్ నాగమణి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి, యాదమ్మ ,కేజీబీవి ఎస్ ఓ.కవిత , మీనా, పుష్పాలత,విమల, బ్యూలారాని,హిమబిందు మరియు అంగన్వాడీ కార్యకర్తలు కళావతి,పుష్ప,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంతర్జాతీయ బాలిక దినోత్సవంను బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని గీతాంజలి స్కూల్లో, గాంధీనగర్ హైస్కూల్లో వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు సిహెచ్ పద్మ, రేవతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లీలా కుమారి పాఠశాల హెచ్ఎం విజయ కుమారి అంగన్వాడీ టీచర్లు రజినీ, విజయ, స్వరూప, నాగలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నార్కట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయబాలిక దినోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలో పాల్గొన్న బాలికలకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ప్రదానం. ఈ కార్యక్రమము లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు , పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, అంజమ్మ, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని కొండూరు,ఎరగండ్లపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్,అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

నకిరేకల్ : భ్రూణ హత్యల నివారణతోనే ఆడపిల్లలను సంరక్షించుకోవచ్చని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జాతీయ బాలిక, అంతర్జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఉపాధ్యాయులు కవిత జ్యోతి లక్ష్మి పద్మ వెంకటయ్య కృష్ణ యాదగిరి గోపి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.మండలంలోని ఒగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్య వివాహకపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం నాగయ్య, కౌన్సిలర్ గాజుల సుకన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ రాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

దేవరకొండ : బాలికలు మానసికంగా ,శారీరకంగా దృఢంగా తయారు కావాలని స్థానిక ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కోరారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డబ్ల్యూ ఈ సి ఆధ్వర్యంలో జాతీయ బాలికల విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె రేణుక, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ రామరాజు , డాక్టర్ ఎస్ శారదా దేవి, డాక్టర్ పృథు, జి. కోటయ్య, ఎన్. బాల, సి .లింగమయ్య, జి. లింగారెడ్డి, డాక్టర్ ఎం. ప్రభాకర్, డాక్టర్ మకట్లాల్, ఎస్ కే అరీఫా, ఏ. శ్రీను, ఎస్ .శ్రీను, సురేష్, నర్మదా, శివకుమార్ ,పాల్గొన్నారు.

దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. అనంతరం బాలికలకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ, నల్ల నరసింహ, అంగన్వాడి సూపర్వైజర్లు టి .రాధా, ఎం. విజయలక్ష్మి ,డి .చిట్టెమ్మ ,తదితరులు పాల్గొన్నారు.